


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

సమష్టిగా ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి గాడిలో పెట్టేందుకు కలిసి పనిచేద్దాం. ప్రజాగళానికి కదిలివచ్చిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు. రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాలనే సంకల్పం మరింత బలపడింది. కలిసికట్టుగా మనం విజయం సాధిస్తున్నాం. సైకోను ఈ రాష్ట్రం నుంచి తరిమికొడదాం. రాష్ట్రాన్ని కాపాడుకుందాం. - నారా చంద్రబాబునాయుడు

జగన్‌రెడ్డి పాలనలో
**పోలవరం ప్రాజెక్ట్ విధ్వంసం**
- దేవినేని
7

గౌతమ్ సవాంగ్ బుకాయింపులు ఆపి తక్షణమే రాజీనామా చేయాలి
- పట్టాభి
8

# ముస్లింలకు మేలు చేసింది.. చేసేది టీడీపీనే



- జగన్ మతరాజకీయలను ముస్లింలు ఎండగట్టాలి
- ఓటమి తప్పదని తెలిసి దిగజారిన ముఖ్యమంత్రి
- పేద ముస్లింలకు ఇచ్చే రంజాన్ తోఫా రద్దు చేసిన జగన్... నేడు మొసలి కన్నీరు
- ముస్లిం సంఘాల నేతలతో చంద్రబాబు

అమరావతి, చైతన్యరథం: సీఎం జగన్మోహన్‌రెడ్డి మొహంలో ఓటమి భయం కొట్టొచ్చినట్లు కనబడుతోందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. కోడి కత్తి డ్రామా నుండి బాబాయ్ హత్య వరకూ అన్నిఅస్త్రాలు ఉపయోగించిన జగన్ ఇప్పుడు మతాలు, కులాలపై పడ్డారని చంద్రబాబు విమర్శించారు. ముస్లింలకు మేలు చేసింది.. చేసేది టీడీపీనే అన్నారు. మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూక్ షిబ్లీతోపాటు పలువురు ముస్లిం సంఘాల నేతలు సోమవారం చంద్రబాబును ఉండవల్లి నివాసంలో కలిశారు. ఎన్డీయే కూటమిలో టీడీపీ చేరడంపై

- మిగతా 2లో...

ప్రధాని సభను భగ్నం చేసేందుకు

# ఆ నలుగురి కుట్ర



- వైసీపీ కార్యకర్తల్లా పోలీసు ఉన్నతాధికారులు
- వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఎన్డీయే నేతల ఫిర్యాదు

3

64 కౌంట్‌డౌన్ కామెంట్రీ



'సిద్ధం' పేరిట భారీ ఎన్నికల సభలు నిర్వహించి అభాసుపాలైన వైసీపీ -మళ్లీ 'మేమంతా సిద్ధం' అంటూ కొత్త ప్రచారం మొదలెడుతుంది. ఇప్పటి వరకూ హెలీకాప్టర్లలో ఆకాశంలో తిరిగిన జగన్, విపక్షాల 'ప్రజాగళం' దెబ్బకు నేలమీదకు దిగారు. నెలరోజులపాటు 'రోడ్ షో' నిర్వహించడానికి ప్రణాళిక రెడీ చేసుకున్నారట.

'పాయ'నుంచి 'పురం'వరకు
'ఫ్యానుగాళ్ల రోడ్డు షోలు'!
నెల రోజులు తప్పదుగా..
జనం చెవిలో మహా సొల్లు!!

అబద్ధాలు రంగరించి
ఆశలెన్నో గుదిగుచ్చి!
హామీలుగ తెస్తున్నరు
ఫ్యానుపార్టీ సన్నాసులు!!

అన్నిసార్లు వినగలము
ఎన్నిసార్లు నమ్మగలము!
పలికిందే పలుకగలరు
పాచిపళ్ల ప్రామిస్సులు!!

వినేవాళ్లు వెర్రోళ్లని
తలచువాళ్లె దద్దమ్మట..!
నడమంత్రపు నియంతకు
గెలుపు ఛాన్సు దక్కదంట!

-మహాదేవ

# సంపద సృష్టించి మెరుగైన సంక్షేమం

- అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి పనులు ప్రారంభిస్తాం
- మంగళగిరిలో దక్షిణభారత దేశంలోనే అతిపెద్ద గోల్డ్‌క్లస్టర్ ఏర్పాటు చేస్తా
- ఎప్పుడూ అందుబాటులో ఉంటా... ఒక్క మెసేజ్‌తో స్పందిస్తా
- బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమంలో యువనేత హామీ

- వివరాలు 2 పేజీలో..



ప్రభుత్వ వెబ్‌సైట్లలో
## జగన్ చిత్రాలు తొలగించాలి
రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ



2

ఓడిపోయే సీట్లు బీసీలకు ఇవ్వడం
## సామాజిక న్యాయమా జగన్‌రెడ్డి?
- కొల్లు రవీంద్ర



8

ఏపీ ప్రజల భవిష్యత్‌కు
## ప్రధాని మోదీ భరోసా
- ధూళిపాళ్ల

- రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని వెల్లడి
- వైసీపీపై ప్రజాగ్రహాన్ని స్పష్టం చేసిన ప్రజాగళం సభ
- సభ భద్రత విషయంలో నిర్లక్ష్యంగా పోలీసులు



7

చైతన్యరథం

# సంపద సృష్టించి మెరుగైన సంక్షేమం అందిస్తాం



- అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి పనులు ప్రారంభిస్తాం
- మంగళగిరిలో దక్షిణభారత దేశంలోనే అతిపెద్ద గోల్డ్‌క్లస్టర్ ఏర్పాటు చేస్తా
- ఎప్పుడూ అందుబాటులో ఉంటా... ఒక్క మెసేజ్‌తో స్పందిస్తా
- బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమంలో యువనేత హామీ

మంగళగిరి: అప్పులతో కాకుండా అభివృద్ధి చేసి రాష్ట్ర ఆదాయం ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలన్నది తెలుగుదేశం పార్టీ విధానమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన నేపథ్యంలో మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరు మిడ్ వ్యాలీ సిటీ, మంజీరా అపార్ట్‌మెంట్ వాసులతో బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేష్ అనే కార్యక్రమంతో యువనేత ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... 2014లో చంద్రబాబునాయుడు సున్నాతో పాలన ప్రారంభించారని, గత అయిదేళ్లలో జగన్ విధ్వంస పాలన కారణంగా 30ఏళ్లు వెనక్కివెళ్లిందని చెప్పారు. అయినప్పటికీ రాష్ట్రాభివృద్ధికి అవసరమైన సమగ్ర ప్రణాళిక తమ వద్ద ఉందని తెలిపారు. పరిశ్రమలు రప్పించడం ద్వారా లక్షల ఉద్యోగాలు కల్పిస్తే రాష్ట్ర ఆదాయం రెట్టింపు అవుతుందని, చంద్రబాబు ఆలోచనల మేరకు 20లక్షలు ఉద్యోగాలు కల్పించడం ద్వారా రెండున్నర రెట్లు పెరుగుతుందని చెప్పారు. ఆదాయం పెంపుదల ద్వారా ఇప్పటికంటే మెరుగైన సంక్షేమాన్ని ప్రజలకు అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి విద్యావంతులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ మూడు ముక్కలాటతో తీవ్రంగా నష్టపోయామని అటు విశాఖ, ఇటు అమరావతి, కర్నూలు ఏదీ అభివృద్ధి చెందలేదన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు బీహార్ కంటే దారుణంగా తయారయ్యాయన్నారు.

### ఒకేరాజధాని-అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం

పాలనా సౌలభ్యం కోసం ఒకేచోట రాజధాని ఏర్పాటుచేసి, అభివృద్ధిని వికేంద్రీకరించాలన్నది టిడిపి విధానమన్నారు. గతఅయిదేళ్లుగా ప్రజారాజధాని అమరావతిలో ఆగిపోయిన పనులన్నింటినీ అధికారంలోకి వచ్చాక ప్రారంభిస్తామన్నారు. వచ్చే 10ఏళ్లలో సమర్థమైన ప్రభుత్వం ఉంటేనే ఈ కష్టాల నుంచి గట్టెక్కగలమన్నారు. రాష్ట్రంలో ప్రతి గడపకు సురక్షితమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జగన్ పాలనలో రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాకపోగా.. ఉన్న పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలి వెళ్లాయన్నారు. చంద్రబాబు మొదలుపెట్టిన పనులు కొనసాగించి ఉంటే లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవివని, రెండు నెలలు ఓపిక పడితే ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటై రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తామని భరోసా ఇచ్చారు.

### మంగళగిరిలో దక్షిణభారత దేశంలోనే అతిపెద్ద గోల్డ్‌కస్టర్ ఏర్పాటు చేస్తా

తానుఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక మంగళగిరి ప్రజలంతా గర్వపడేలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక తాను ఉండవల్లిలో అందుబాటులో ఉంటా, ఎవరికి ఏ సమస్య వచ్చినా ఒక్క మెసేజ్‌తో స్పందిస్తానని చెప్పారు.లోకేష్ మాట్లాడుతూ 'మంగళగిరిలో పెద్దసంఖ్యలో ఉన్న స్వర్ణకారులు ఉన్నారు.ప్రజాప్రభుత్వం వచ్చాక దక్షిణభారత దేశంలోనే అతిపెద్ద గోల్డ్‌క్లస్టర్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తాం. దీనివల్ల వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మంగళ గిరిని రిక్రియేషన్ సెంటర్‌గా మార్చేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. మంగళగిరిని ఐటీ హబ్‌గా మారుస్తాం. గన్నవరం విమానాశ్రయాన్ని విస్తరిస్తాం. అంతర్జాతీయ సర్వీసులను అందుబాటు లోకి తీసుకువస్తాం. గతంలో స్వల్ప మెజార్టీతో నేను ఓడిపోయాను. ఎన్నికల తర్వాత పెమ్మసాని చంద్రశేఖర్,నేను డబుల్ ఇంజిన్ తరహాలో వేగవంతంగా అభివృద్ధిచేస్తాం. నియోజకవర్గం లో ప్రధా న నీటి సమస్య ఉంది. టీడీపీ హయాంలో తాగునీటి కోసం పైప్‌లైన్ నిర్మాణపనులు ప్రారంభి స్తే వైసీపీ వచ్చిన తర్వాత నిలిపివేశారు. రెండు నెలలు ఓపిక పట్టండి.. ఏడాదిలో మంగళగిరి పరిధిలోని అన్ని గ్రామాలకు కృష్ణానది నుంచి తాగునీటి సౌకర్యం కల్పిస్తాం. మంజీరా అపార్ట్ మెంటు పక్కన ఉన్న వాగుకు లైనింగ్ ఏర్పాటుచేసి ఇక్కడ ఉన్న ప్రజల సమస్యను పరిష్కరిస్తాం.

### అసమర్థ ఎమ్మెల్యే వల్లే అభివృద్ధి శూన్యం

సమర్థుడైన శాసనసభ్యుడి లేకపోవడంతో రాష్ట్రం నడిబొడ్డున ఉన్నా గత పదేళ్లుగా మంగళగిరి ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే రూ.2వేల కోట్లతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి గాలికొదిలేశారు. టీడీపీ ప్రభుత్వం ఖర్చుచేసిన నిధుల్లో 10శాతం కూడా ఖర్చుపెట్టలేదు. కృష్ణానది పక్కనే ఉన్నా నియోజకవర్గ ప్రజలకు కనీసం తాగునీరు అందించలేకపోయారు. టీడీపీ హయాంలో మంగళగిరికి ఐటీ పరిశ్రమలు తీసుకువచ్చాం. ఏపీఐఐసీ ద్వారా వివిధ పరిశ్రమలకు భూములు కూడా కేటాయించడం జరిగింది. ఆ పనులను ముందుకు తీసుకెళ్లలేదు. నేను మంగళగిరిలో ఓడిపోయినప్పటికీ నాలుగేళ్ల పది నెలల నుంచి ఈ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నా. సొంత నిధులతో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టా. మంగళగిరిలో చేనేత వృత్తిని నమ్ముకున్న వారి కోసం పలు కార్యక్రమాలు చేపట్టాం. స్వర్ణకారుల కోసం కూడా వివిధ కార్యక్రమాలు రూపకల్పన చేశాం.

### లోకేష్ మంగళగిరి అభ్యర్థి కావడం అదృష్టం

గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... 'నేను అమెరికా వెళ్లి 24 సంవత్సరాలు అయింది. ఇటీవల కాలంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధిని చూస్తుంటే తర్వలోనే అమెరికాను మించిపోయేలా ఉంది. ఇక్కడ మిడ్ వాలీ సిటీ లాంటి అపార్ట్ మెంట్ లు చూస్తున్నప్పుడు ప్రజల జీవన ప్రమాణాలు ఏవిధంగా పెరిగాయో అర్థమవుతోంది. 2019లో టీడీపీ ప్రభుత్వం వచ్చి ఉంటే ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోయి ఉండేవి.

రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి. వచ్చే 10 ఏళ్లు మంగళగిరి అభివృద్ధి పథంతో దూసుకెళ్తుంది. లోకేష్ పోటీచేస్తుండటం ఇక్కడి ప్రజల అదృష్టం. లోకేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి. ఇందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి. ఇప్పటికే గెలుపు ఖాయమైంది. రాబోయే 20ఏళ్లు టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఎన్ఆర్ఐలు కూడా తిరిగి వచ్చే పరిస్థితి వస్తుంది. నన్ను, లోకేష్ ను మంగళగిరి ప్రజలు ఆశీర్వదించాలి' అని చంద్రశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### ప్రతిపక్షనేతలను తిట్టేవారికే వైసిపి టిక్కెట్లు!

భావప్రకటన స్వేచ్ఛను వైసీపీ ప్రభుత్వం కాలరా సిందన్నారు. సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలు వెల్లడించిన మహిళలపై పేటిఎం బ్యాచ్ అసభ్యకరమైన కామెంట్స్ పెడుతున్నా.. వారిపై ఎలాంటి చర్యలు లేవన్నారు.తన తల్లిని కూడా అవమానించారన్నారు. మహి ళలను గౌరవించే విధంగా విద్యావ్యవస్థలో మార్పులు తీసుకువస్తామన్నారు. చంద్రబాబును అసెంబ్లీ సాక్షిగా నారాయణస్వామి అసభ్య పదజాలంతో అవమానిస్తే ముఖ్యమంత్రి కనీసం స్పందించలేదన్నారు. పైగా ప్రతిపక్షనేతలను బాగా తిడితేనే టిక్కెట్లు ఇస్తామని జగన్ నిస్సిగ్గుగా ఆ పార్టీవారికి చెబుతున్నారన్నారు. ఇటువంటి వారికి ఓటుతోనే ప్రజలు బుద్ధిచెప్పాల్సి ఉం దన్నారు. వివేకా హత్య కేసులో నారాసుర రక్త చరిత్ర అంటూ దుష్ప్రచారం చేశారని, ఇవాళ ఆయన సొంత కూతురే వివేకాను ఎవరు చంపారో వెల్లడించారని చెప్పారు.



## ప్రభుత్వ వెబ్‌సైట్లలో జగన్ చిత్రాలు తొలగించాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ**

అమరావతి, చైతన్యరథం: ప్రభుత్వశాఖల వెబ్‌సైట్లలో సీఎం జగన్, మంత్రుల చిత్రాలు తొలగించాలని కోరుతూ ఏపీ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి తెదేపా ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మార్చి 18 మధ్యాహ్నం 8 గంటలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి కోడ్ అమల్లోకి వచ్చిందని ఆయన తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం కోడ్ అమల్లోకి వచ్చిన క్షణం నుంచి ప్రభుత్వ వెబ్ పేజీల్లో రాజకీయ పార్టీలకు చెందినవారి ఫొటోలు ఉండరాదని పేర్కొన్నారు. నేటికీ వాటిలో ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రాలు దర్శనమిస్తున్నాయని ఆరోపించారు. వీటిని తొలగించాలంటూ వివిధ



ప్రభుత్వశాఖలకు చెందిన సెక్రటరీలు, శాఖాధిపతులకు ఆదేశాలు జారీ చేయాలని లేఖలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ముస్లింలకు మేలు చేసింది.. చేసేది టీడీపీనే

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత మాట్లాడుతూ....జనసేనతో పొత్తు సమయంలో కుల రాజకీయం చేసి బోల్తాపడ్డ జగన్ అండ్ టీం... ఇప్పుడు బీజేపీతో పొత్తు అనంతరం మత రాజకీయానికి తెరతీసిందని చంద్రబాబు అన్నారు. టీడీపీ బీజేపీ పొత్తుతో ముస్లిం మైనారిటీలకు నష్టం అంటూ వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలను నమ్మరని, ముస్లిం సంఘాల నేతలు కూడా వైసీపీ మత రాజకీయాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ముస్లింలపై జగన్ కు నిజంగా ప్రేమ ఉంటే రంజాన్ మాసంలో ఇచ్చే రంజాన్ తోఫా కూడా ఎందుకు ఇవ్వడం లేదని చంద్రబాబు ప్రశ్నించారు. ముస్లింలకు ఇచ్చే దల్హన్ పథకం, దుకాన్ మకాన్ సహా పది సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్...ఎన్నికలు రాగానే మత రాజకీయంతో లబ్ది పొందాలని చూస్తున్నాడని దుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వంలో ముస్లింలకు ఒక్క పథకం అయినా ఉంటే చెప్పాలని డిమాండ్ చేశారు. మనం కడపలో 90 శాతం



పూర్తి చేసిన హజ్ హౌస్ ను కూడా పూర్తి చెయ్యలేకపోయిన జగన్ కు మైనారిటీ గురించి మాట్లాడే హక్కు లేదని అన్నారు. ముస్లింల ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల్లో రాజీ ఉండదని చంద్రబాబు స్పష్టం చేశారు.

- వైసీపీ కార్యకర్తల్లా పోలీసు ఉన్నతాధికారులు
- వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని ఎన్డీయే నేతల ఫిర్యాదు

## ప్రధాని సభను భగ్నం చేసేందుకు

# ఆ నలుగురి కుట్ర



విజయవాడ, చైతన్యరథం: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి పాల్గొన్న ప్రజాగళం సభను భగ్నం చేసేందుకు నలుగురు పోలీసు ఉన్నతాధి కారులు కుట్రపన్నారని ఎన్డీయే నేతలు ఆరోపించారు. డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఏడీజీ పీఎస్ఆర్ అంజనేయులు, గుంటూరు రేంజ్ ఐజీ పాల్ రాజ్, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డిలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కోరారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన సభకు నిరంతరం అంతరాలు వస్తూన్నా పోలీసులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. ఈ విషయంపై సోమవారం నాడు ఎన్డీఏ నేతలు వర్ల రామయ్య, పాతూరి నాగభూషణం, చిల్లపల్లి శ్రీనివాస రావు, బుచ్చి రాంప్రసాద్, షేక్ బాజి, బండ్రెడ్డి రామ కృష్ణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పోలీసుల వైఫల్యాన్ని దుయ్యబట్టారు.

**సభను భగ్నం చేయాలని నలుగురు పోలీసు అధికారులు కంకణం కట్టుకున్నారు: తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**

ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ బరితెగించి వ్యవహరిస్తోందని తెలుగుదేశం సీనియర్ నేత వర్ల రామయ్య మండి పడ్డారు. "చట్టంతో పని లేదు. తమ విధి విధానాలంటే గౌరవం లేదు. ఎన్డీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గళం సభకు సాక్షాత్తు భారత ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభకు మేము ఊహించిన దానికంటే లక్షలాది మంది కదలి వచ్చారు. ఈ సభకు కావాల్సిన భద్రతా ఏర్పాట్లు చేయండని ఈ నెల 12వ తేదీన రాష్ట్ర డీజీపీకి తెలుగుదేశం పార్టీ నుంచి లేఖ పంపించాం. కానీ నిమ్మకు నీరెత్తినట్లు పోలీసులు కూర్చొని సభను చిన్నాభిన్నం చేసేందుకు కుట్రపన్నారు. మేము ఎంత చెప్పినా ట్రాఫిక్‌ను క్రమ బద్ధీకరించలేదు. విద్యుత్, సౌండ్ బాక్సుల స్తంభాలు పైకి అభిమానులు, కార్యకర్తలు ఎక్కితే వారిని దింపేం దుకు సాయం చేయమని మేము, మా వాలంటీర్లు పోలీసు వారిని కోరినా పట్టించుకోలేదు. ప్రోటోకాల్‌ను కూడా ఉల్లంఘించి విద్యుత్‌స్తంభాలు దిగాలని స్వయం గా ప్రధానే విజ్ఞప్తి చేశారు. ప్రదాని సభ అనుకున్నారో, దారిన పోయే దానయ్య సభ అనుకున్నారో మాకు అర్థం కాలేదు" అని ఆయన అన్నారు.

"పల్నాడు ఎస్పీ అనవసరంగా ఖాకీ చొక్కా వేసు కున్నాడు. వైసీపీ కార్యకర్తగా పల్నాడు ఎస్పీ వ్యవహ రించారు. సభను భగ్నం చేసేందుకు సాయ శక్తులా ఎస్పీ పనిచేశాడు. లక్షన్నర ప్రజలు వస్తారని ఇంటెలి జెన్స్ వాళ్ళు అనుకన్నారు.. కానీ పది లక్షల మందికి పైగా జనం వచ్చేసరికి సభను భగ్నం చేయాలని ఇంటె లిజెన్స్ డీజీ కంకణం కట్టుకున్నాడు. ప్రధాని ప్రసంగిం చే సభలో మైక్ డిస్టర్బ్ కావడం ఏమిటి? ప్రధాని మాట్లాడుతుంటే కరెంట్ పోవడం ఎప్పుడైనా ఉందా? ప్రధాని ప్రసంగంలో 11 నిమిషాలు కరెంట్ పోవడం ఏమిటి? ఇది కేవలం పోలీసుల వైఫల్యం మాత్రమే. జగన్‌రెడ్డి ఓడిపోతే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని వెళ్ళిపోతానని డీజీలు, ఐజీలు, ఎస్పీలు అనుకుంటు న్నారు. అప్పటి వరకు ఎందుకు ఇప్పుడే పారిపోండి. రాష్ట్ర ప్రభుత్వానికి సేవ చేయడంలో వీళ్ళందరూ పునీ తులు అవుతున్నారు. అందుకే డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఏడీజీ పీఎస్ఆర్ అంజనేయులు, గుంటూ రు రేంజ్ ఐజీ పాల్ రాజ్, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డిలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆధారాల తో సహా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. ఈ నలుగురు అధికారులు ఎన్నికల విధుల్లో గనుక పాల్గొం టే ఎన్నికల సజావుగా సాగవు కాబట్టి వారిని ఎన్నికలు అయ్యేంతవరకు ఎటువంటి కార్యకలాపాల్లో, విధుల్లో ఉండకుండా, వారిని దూరంగా పెట్టాలని ఎన్నికల అధికారిని కోరాం" అని రామయ్య తెలియజేశారు.

**అధికార పక్షానికి పోలీసులు కొమ్ము కాశారు: బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జ్ పాతూరి నాగభూషణం**

ప్రధాని విషయంలో ప్రోటోకాల్ పాటించని నాటి తెలంగాణ ముఖ్యమంత్రి పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో మనందరికి తెలుసునని, రానున్న రోజుల్లో జగన్‌రెడ్డి పరిస్థితి కూడా అలానే కాబోతుందని బీజేపీ నేత పాతూ రి నాగభూషణం జోస్యం చెప్పారు. "ప్రజాగళం సభకు రావాల్సిన చాలామంది ప్రజలు రోడ్లపైనే ఉండిపోయా రు. పోలీసులు కావాలనే ట్రాఫిక్‌ని క్రమ బద్ధీకరించ లేదు. కేవలం సభను భగ్నం చేయాలనే వైసీపీ ప్రభు త్వం కుట్ర చేసింది. డయాస్ మీద కూర్చునే నాయకు లకు స్టేజ్ పాసులు అడిగితే ఎస్పీ మా కాల్స్‌కు స్పందిం చలేదు. చివరికి ఎస్పీజీకి కంప్లైంట్ చేస్తే గానీ మాకు ఎస్పీ పాసులు ఇవ్వలేదు. ప్రధానిని సత్కరించేందుకు, స్వాగతించేందుకు బొకేలు, శాలువాలు కూడా స్టేజ్ మీదకు తీసుకెళ్లనివ్వకుండా పల్నాడు ఎస్పీ అడ్డుకున్నా రు. ఇటువంటి అరాచకాలు చేశారు కాబట్టే ఈసీని కలిసి ఫిర్యాదు చేయాల్సి వచ్చింది. అధికార పార్టీకి పోలీసు అధికారులు కొమ్ము కాయడం సరికాదు. రానున్న రోజుల్లో మోదీ, అమిత్ షా సభలు జరగను న్నాయి. మరలా ఇటువంటి దుర్మార్గమైన చర్యలు జరగకుండా ఉండాలని ఈసీకి ఫిర్యాదు చేశాం. నిన్నటి సభలో పోలీసుల తీరుపై పీఎంవోకు కూడా ఫిర్యాదు చేస్తాం" అని నాగభూషణం తెలిపారు.

**భారత ప్రజాస్వామ్యానికే అవమానకరం: జనసేన కృష్ణా జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ**

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యానికి అధినేత ప్రధాని నరేంద్ర మోదీ.. మన రాష్ట్రంలో పర్యటిస్తుంటే కావాల్సిన భద్రతా ఏర్పాట్లుచేయడంలో పోలీసు యం త్రాంగం విఫలమయ్యిందని జనసేన నేత బండ్రెడ్డి రామకృష్ణ అన్నారు. "ప్రధాని మోదీ హాజరైన సభలో 11 నిమిషాల పాటు విద్యుత్ నిలిపివేశారు. ఇలాంటి పోలీసు వ్యవస్థను పెట్టుకొని ఎన్నికలు నిర్వహించడం చాలా కష్టం. పోలీసు వ్యవస్థలో ఖచ్చితంగా మార్పులు చేయాలని ఎన్నికల అధికారిని మేము కోరాం. నిన్న జరిగిన సంఘటన భారత ప్రజాస్వామ్యానికి అవమాన కరం. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రత చేయడంలో పోలీసులు విఫలమయ్యారు. సౌండ్ బాక్సులు వద్దకు జనం రాకుండా చూసే బాధ్యత పోలీసులదే. ఎటు వంటి భద్రత తీసుకోవాలో ఎస్‌పీజీ చెప్పినా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఈవిషయాన్ని పరిగణలో నికి తీసుకొని వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకొవాలిన ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేశాం" అని తెలియజేశారు.

## చరిత్ర సృష్టించిన ప్రజాగళం సభ

- విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు
- ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు నూకసాని బాలాజీ



ఒంగోలు (చైతన్యరథం): ప్రజలు ఉరిమే ఉత్సాహంతో పాల్గొని రాష్ట్రంలో రాక్షస పాలన అంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, ఈ విషయం ప్రజాగళం సభతో మరోసారి బహిర్గత మైందని జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైసీపీ పాలన అంతం కాబోతుందని సభకు వచ్చిన ప్రజలు చూపించిన ఉత్సాహంతో తెలిసిపోతుందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీల జెండాలు వేరు కావచ్చు కానీ... మా అజెండా ఒక్కటేనని అదే సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ అని నూకసాని పునరుద్ఘాటిం చారు. టీడీపీ - బీజేపీ - జనసేన పార్టీల కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నూకసాని అన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని పెకిలించి మన భవిష్యత్తును అందంగా తీర్చు దిద్దుకోవాల్సింది మనమేనని అన్నారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి వల్లే ఏపీ అభివృద్ధి చెందలేదన్నారు. గత ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుపడింద న్నారు. రాష్ట్రానికి త్వరలో మంచి రోజులు రాను న్నాయని, వచ్చేది బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని నూకసాని మరొక్కసారి స్పష్టం చేశారు. జగన్ ప్రభు త్వానికి చరమగీతం పాడాలన్న సంకల్పా లు తీసుకోవాలని నూకసాని ప్రజలకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థు లకు ఓట్లు వేసి కూటమిని అధికారంలోకి తీసుకురావాలని డాక్టర్ నూకసాని బాలాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పోలీసుల తీరు అనుమానాలకు తావిస్తోంది

**- నాదెండ్ల మనోహర్**



మంగళగిరి, చైతన్యరథం: బొప్పూడిలో ఆదివారం నిర్వహించిన ప్రజాగళం సభలో పోలీసులు వ్యవహరించిన తీరు పలు అనుమానాలకు తావిస్తోందని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. దేశ ప్రధాని సభకు జిల్లా అధికారులు బ్లాంక్ పాసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. నేతల సహకారంతో సభ విజయవంతంగా జరిగిందని తెలిపారు. పొత్తుల్లో భాగంగా సీట్లు ఆశించి రాని వారికి భవిష్యత్తులో న్యాయం చేస్తామని చెప్పారు. "పవన్ కల్యాణ్ నాలుగేళ్ల కృషికి నిన్నటి సభతో ఫలితం వచ్చింది. త్వరలోనే ఆయన ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారు. మూడు పార్టీల కలయిక ప్రజలకు మేలు చేస్తుంది. వైకాపా అవినీతిని ప్రధాని మోదీ ప్రజల ముందు ఉంచారు. సంక్షేమం, అభివృద్ధి నినాదంతో ముందుకెళ్తాం. పోలీసుల నిర్లక్ష్యం వల్ల సభలో చాలా ఇబ్బందులు వచ్చాయి. దీనిపై ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తాం." అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## తెలంగాణా గవర్నర్ పదవికి తమిళసై రాజీనామా

హైదరాబాద్: తెలంగాణ గవర్నర్ పదవికి తమిళసై రాజీనామా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకే ఆమె పదవి వీడినట్లు సమాచారం. 2019 సెప్టెంబర్ 8న ఆమె తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. తర్వాత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తించారు.

ఈ పదవికి కూడా ఆమె రాజీనామా సమర్పించారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపించారు. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో తమిళనాడు నుంచి భాజపా తరఫున ఆమె బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

గవర్నర్ పదవి చేపట్టకముందు తమిళనాడు భాజపా అధ్యక్షురాలిగా ఆమె వ్యవహరించిన విషయం తెలిసిందే.

చైతన్యరథం

# మంగళగిరిని అభివృద్ధికి కేరాఫ్‌గా మారుస్తా!

## అవకాశమివ్వండి... అందుబాటులో ఉండి సేవలందిస్తా!

## తటస్థ ప్రముఖులతో యువనేత లోకేష్

మంగళగిరి: మంగళగిరిని అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చడమే లక్ష్యమని, రాబోయే ఎన్నికల్లో తనకు అవకాశమిస్తే అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని యువనేత, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని పలువురు తటస్థ ప్రముఖులను యువనేత లోకేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తొలుత మంగళగిరి 8వవార్డుకు చెందిన ప్రముఖుడు అందే వెంకన్న నివాసానికి వెళ్లిన యువనేతకు వారి కుటుంబసభ్యులు సాదరంగా స్వాగతం పలికారు. వెంకన్న ఆర్ఎస్ఎస్ లో క్రియాశీలక సంచాలక్ సభ్యుడిగా ఉన్నారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలతోపాటు పద్మశాలి సామాజికవర్గీయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంకన్నఈ సందర్భంగా యువనేత ఎదుట ప్రస్తావించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా తాను రాష్ట్రవ్యాప్తంగా చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలపై లోతైన అధ్యయనం చేశానని, అధికారంలోకి వచ్చాక చేనేతల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని చెప్పారు. ఇప్పటికే టాటా ట్రస్ట్ ద్వారా చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ కల్పించే పైలట్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని, ఇది విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరో 2నెలల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేతలకు ఉత్పత్తులకు జీఎస్టీ రద్దుచేయాలని నిర్ణయించామని తెలిపారు. తర్వాత నవులూరు వెళ్లి యాదవ సామాజికవర్గ ప్రముఖుడు, రైస్ మిల్లర్, ఇటుకల వ్యాపారి బత్తుల శ్రీనివాసరావును కలుసుకున్నారు. ఈ సందర్భంగా తాము నిర్వహిస్తున్న వ్యాపారాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత దృష్టికి తెచ్చారు. గత అయిదేళ్లుగా రాష్ట్రంలో ఏ వ్యాపారవర్గం ప్రశాంతంగా తమ కార్యకలాపాలు నిర్వహించుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇసుక అందుబాటులో లేకుండా చేయడంతో నిర్మాణరంగం తీవ్రంగా దెబ్బతిందని చెప్పారు. రాబోయే ప్రజాప్రభుత్వంలో ఎటువంటి వేధింపులు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో యాదవ సామాజికవర్గీయులు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీనివాసరావు ఈ సందర్భంగా ప్రస్తావించారు. బీసీలకు అన్నివిధాలా అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీయేనని, రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. చివరగా మంగళగిరి రూరల్ యర్రబాలెం వెళ్లి ముస్లిం సామాజికవర్గ ప్రముఖుడు, ఆటోమొబైల్ వ్యాపారి సయ్యద్ బాజీ షేక్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా బాజీ షేక్ మాట్లాడుతూ... అమరావతి నిర్మాణ పనులను నిలిపివేయడం వల్ల తమ గ్రామంలో ఎంతో మంది యువకులు నిరుద్యోగులుగా మారారని తెలిపారు. యర్రబాలెంలో షాదీఖానా నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిందిగా విన్నవించారు. యువనేత లోకేష్ స్పందిస్తూ...

టిడిపి హయాంలో మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసాం, రంజాన్ తోఫా, పెళ్లి కానుక, ఇమామ్, మౌజామ్‌లకు గౌరవ వేతనం,షాదిఖానాల నిర్మాణం, రంజాన్ వస్తే మసీదుల మరమత్తులు, రంగులు వెయ్యడానికి నిధులు కేటాయించడం జరిగింది. కానీ జగన్ ప్రభుత్వం మైనార్టీలకు ఉన్న సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసింది. వైకాపా నాయకులు దాడులు, వేధింపులు కారణంగా అబ్దుల్ సలామ్, మిస్బా, ఇబ్రహీం లాంటి ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు అని అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అమరావతి నిర్మాణ పనులను జెట్ స్పీడుతో పరుగులు తీయిస్తారని చెప్పారు. అధికారంలోకి వచ్చాక యర్రబాలెంలో షాదీఖానా నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని యువనేత లోకేష్ హామీ ఇచ్చారు.













చైతన్యరథం

# రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆర్కే చేసిందేమిటి?

- వైసిపి నుంచి బయటకెళ్లి జగన్ మోసం చేశాడన్నాడు
- ప్యాకేజి అందగానే జగనంత గొప్పోడు లేడంటున్నాడు
- రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్ ధ్వజం

మంగళగిరి: రెండుసార్లు ఆర్కేని మంగళగిరి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆయన నియోజకవర్గానికి ఏం చేశారని యువనేత నారా లోకేష్ నిలదీశారు. మంగళ గిరి నియోజకవర్గం చింతలపూడి, మంచికలపూడి, కాటంరాజు కొండూరు రచ్చబండ సభలకు హాజరైన యువనేత ఆయా గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆర్కే నియోజకవర్గంలో కనీసం రోడ్లువేయలేకపోయారు. ఇటీవల పార్టీనుంచి బయటకు వెళ్లేటపుడు జగన్ మంగళగిరికి మోసం చేశాడు, నిధులు ఇవ్వలేదన్నాడు. ప్యాకేజి అందగానే మళ్లీ వైసిపిలోకి వచ్చి జగనంత గొప్పోడు లేడంటున్నాడు. రెండునెలల్లో ఏమి మారిపోయింది? టిడిపి అధికారంలో ఉన్నపుడు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే ఆర్కే కేసులు వేసి అడ్డుకున్నారు. గత ఎన్నికల్లో నేను ఓడిపోయినా ఇక్కడే ఉండి ప్రజలకు సేవచేశా, సొంతనిధులతో 29 సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశా.

గత ప్రభుత్వంలో మంగళగిరికి ఐటి కంపెనీలను రప్పించా. రెండుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆర్కే స్థానిక యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఘోరంగా ఫెయిలయ్యాడని లోకేష్ దుయ్యబట్టారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్. జగన్ పాలనలో బాధితులుగా మారిన ప్రజలకు స్వాంతన చేకూర్చేందుకు బాబు సూపర్ -6 పథకాలను ప్రకటించాం. అధికారంలోకి వచ్చాక పథకాలను అమలుచేసి పేదలకు అండగా నిలుస్తాం.

గత ఎన్నికల్లో ఓడిపోయినా ఎన్టీఆర్,చంద్రబాబు స్ఫూర్తితో ప్రజల్లోనే ఉంటూ సేవలందిస్తున్నా, నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా, గత అయిదేళ్లుగా నేను చేసిన మంచి పనులు చూసి నన్ను ఆశీర్వదించండి.



### అండర్ గ్రౌండ్ డ్రైనేజి, రోడ్ల నిర్మాణం చేపడతాం

చింతలపూడి గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత దృష్టికి తెస్తూ... గ్రామంలో డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉంది, పెండింగ్ లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలి, శ్మశానాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ... ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంగళగిరి నియోజకవర్గ పరిధిలో భూగర్భ డ్రైనేజి ఏర్పాటుచేస్తాం, ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తాం. జగన్ పాలనలో 30లక్షల ఇళ్లు కట్టిస్తామని చెప్పి 3వేల ఇళ్లు కూడా కట్టలేదు. మేం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ పరిధిలో ఇల్లు లేని పేదలకు అధునాతన టెక్నాలజీతో 20వేల పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్లు, బిటి రోడ్లతో పాటు గ్రామంలో శ్మశాన వాటికను అభివృద్ధి చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని అటవీ, కొండవాలు ప్రాంతాలు, పోరంబోకు, రైల్వే స్థలాల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న వారికి పట్టాలు అందజేస్తాం. పొలాలకు వెళ్లే పుంతరోడ్లు, చెరువులు అభివృద్ధి చేస్తామని చెప్పారు.

### లోకేష్‌ను లక్ష మెజారిటీతో గెలిపించాలి: చిల్లపల్లి

మంచికలపూడిలో జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... రచ్చబండ ద్వారా లోకేష్ గ్రామాలకు వచ్చి సమస్యలు తెలుసుకోవడం అభినందనీయమన్నారు. యువనేత లోకేష్ ను లక్ష మెజారిటీతో గెలిపించి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా అభివృద్ధి చేసుకోవాలని కోరారు. మంచికలపూడి గ్రామస్తులు లోకేష్ ఎదుట సమస్యలు చెబుతూ... గ్రామంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి, తరచూ రైల్వే గేటు పడుతుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం, దుగ్గిరాల వెళ్లేందుకు బస్ సౌకర్యం లేదు. గ్రామంలో సచివాలయం లేకపోవడంతో మోరంపూడి వెళ్లాల్సి వస్తోంది, ఇళ్లులేని వారికి పక్కా ఇళ్లు నిర్మించాలని కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే అన్ని గ్రామాల్లో భూగర్భ డ్రైనేజి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. 4నెలల్లో చింతలపూడి,మంచికలపూడి, కొండూరు కలిపే రహదారిని నిర్మాణం చేపడతామని చెప్పారు. మంచికలపూడి సచివాలయ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. మాదిగ కమ్యూనిటీ హాలు, బిసిలకు కళ్యాణ మండపం నిర్మాణాలను కూడా చేపడతామని లోకేష్ హామీఇచ్చారు.

### పేదరికం లేని మంగళగిరిగా తీర్చిదిద్దుతా!

కె.కొండూరు రచ్చబండలో యువనేత లోకేష్

కంతంరాజు కొండూరు రచ్చబండ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే పేదరికం లేని మంగళగిరిగా తీర్చిదిద్దుతానని, రాష్ట్రం మొత్తం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి చేస్తానని యువనేత నారా లోకేష్ తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంగళగిరి నియోజకవర్గానికి పరిశ్రమలు రప్పించి యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కె.కొండూరు గ్రామస్థులు లోకేష్ కు సమస్యలను విన్నవిస్తూ... తమ గ్రామ సమీపంలోని హైలెవల్ కెనాల్ పై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలి, మహిళల స్వయం ఉపాధికి చర్యలు చేపట్టాలి, పొలాలకు వెళ్లే డొంక రోడ్లు నిర్మించాలి. ఎస్సీ కాలనీల్లో రోడ్లు, శ్మశాన వాటిక ప్రహరీగోడ, కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టాలి, ఉన్నత చదువులు చదివిన యువతకు ఉద్యోగాలు కల్పించాలి, తాగునీటి సమస్య పరిష్కరించాలి, పేదలకు ఇళ్లస్థలాలతో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అధికారంలోకి వచ్చాక గ్రామస్థులు తన దృష్టికి తెచ్చిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని యువనేత భరోసా ఇచ్చారు.



# లోకేష్ సమక్షంలో 200మంది టీడీపీలో చేరిక









మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ లోకి వలసల పరంపర కొనసాగుతోంది. మంగళగిరి పట్టణ ప్రముఖ బిసి నేత ఆకురాతి నాగేంద్రం సహా 200 కుటుంబాలు యువనేత నారా లోకేష్ సమక్షంలో సోమవారం ఉండవల్లి లోని నివాసంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారందరికి యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాగేంద్రంతో పాటు గోలి నాగార్జున, కొల్లి వెంకట రమణ, కాసుల వేణు, కాటాబత్తుల విజయ్, పెంట పాటి రవి,మునగాల శ్రీనివాస్, వద్ది వసంత, ఆకురాతి శ్రీను, చీపురి వెంకటేశ్వరరావు, నాగులపల్లి వెంకట రత్నం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... బంగారు నగల పేరు చెబితే మంగళగిరి గుర్తొచ్చేవిధంగా మంగళగిరి ప్రాంతాన్ని గోల్డ్ హబ్ గా తీర్చిదిదుతామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలో స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటాం అని చెప్పారు. కోవిడ్ సమయంలో మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు అనేక విధాలుగా సేవ చేశామని, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ 29 సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. గతంలో మంగళగిరికి ఐటీ కంపెనీలు తీసుకువచ్చానని, మళ్లీ అధికారంలోకి వచ్చాక పెద్దఎత్తున ఐటి కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని చెప్పారు. చేనేతలను అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి ఇచ్చిన అన్ని హామీలన్నీ నెరవేర్చి తీరుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకీదేవి, దామర్ల రాజు, షేక్ రియాజ్, గోవాద దుర్గారావు, జగ్గారపు రాము, మంద్రు రాము, చిలకా వెంకటేశ్వరరావు, గుంటి నాగరాజు, వంగర రమేష్, కాశిన కొండలు, పడిశ నరేష్ తదితరులు పాల్గొన్నారు.









ఇప్పుడు -మంగళగిరి సెగ్మెంటే యువనేత ఇల్లు. నియోజకవర్గ ప్రజలే కుటుంబం. తాతా బామ్మా, పెద్దమ్మా పెద్నాన, బాబాయ్ పిన్నీ, అక్కా చెల్లి, తమ్ముడూ అన్న.. ఇలా తన రాజకీయ కుటుంబాన్ని చూసుకుంటూ, పలకరిస్తూ, కష్టసుఖాలు అడుగుతూ, సమస్యలను పరిశీలిస్తూ.. రోజంతా ఉత్సాహంగా తిరిగారు. చింతలపూడి, మంచికలపూడి, కాటంరాజు కొందూరు రచ్చబండ సభల్లో -తన కుటుంబానికి ఏం చేయదలచుకున్నాడో విస్పష్టంగా చెప్పాడు. రెండుసార్లు ఆర్కేని గెలిపించినా ఏం చేయలేకపోయారని నిలదీస్తూనే.. అంతకుమించిన అభివృద్ధి చేసుకుందామని తన కుటుంబీకులకు ధైర్యం చెప్పారు. గత ఎన్నికల్లో తనను ఓడించినా, ఇక్కడేఉండి సొంత నిధులతో సేవ చేయడంలో ఆనందం పొందానన్నారు. జగన్ పాలనలో బాధితులుగా మిగిలిన ప్రజలకు స్వాంతన చేకూర్చేందుకు బాబు సూపర్ -6 పథకాలను ప్రకటించారని, అధికారంలోకి వచ్చాక పథకాలను అమలుచేసి పేదలకు అండగా నిలుస్తానని ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్ నియోజకవర్గ ప్రజలకు ప్రామిస్ చేశారు.







చైతన్యరథం

# నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంపై పాట ఆవిష్కరణ

- భువనమ్మ వచ్చింది.. భరోసా ఇచ్చింది పేరుతో పాట
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించిన టీడీపీ నేతలు



అమరావతి, చైతన్యరథం: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేస్తున్న నిజం గెలవాలి కార్యక్రమంపై పార్టీ నాయకులు దారపనేని నరేంద్ర, పెద్ది వంశీ ఆధ్వర్యంలో రూపొందించిన "భువనమ్మ వచ్చింది-భరోసా ఇచ్చింది" అనే పాటను పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ నేతలు ఆవిష్కరించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో పార్టీ కార్యకర్తలు మనస్తాపానికి గురై 206మంది మృతి చెందారు. వారి కుటుంబాలను నారా భువనేశ్వరి "నిజం గెలవాలి"పేరుతో పరామర్శించి, వారిని ఆదుకుంటున్నారు. ఈ కార్యక్రమంపై రూపొందించిన పాటను పార్టీ సీనియర్ నాయకులు ఎం.ఏ.షరీఫ్,టీడీ జనార్ధన్,ధూళిపాళ్ల నరేంద్రకుమార్, బీ.టీ.నాయుడు, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, నీలాయపాలెం విజయ్‌కుమార్, మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, నాదెండ్ల బ్రహ్మంచౌదరి తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 206 మంది కార్యకర్తలు చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక గుండె పోటుతో మృతిచెందారు.

ఇప్పటివరకు నారా భువనేశ్వరి 33 రోజుల్లో, 10 విడతలుగా, 20 పార్లమెంటు నియోజకవర్గాలు, 66 అసెంబ్లీ నియోజకవర్గాల్లో, 6,092 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణంచేసి 149 మంది కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, వారికి ఆర్థికసాయం అందించివారిలో మనోధైర్యాన్ని నింపారు. చదువుకుంటున్న కార్యకర్తల కుటుంబాల్లో కొంత మందిని ఎన్టీఆర్ ట్రస్టులో చదివించేందుకు పూర్తి బాధ్యతలను భువనేశ్వరి చేపట్టారు. మీకు కష్టం వస్తే పార్టీ మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందనే నమ్మకాన్ని కార్యకర్తల కుటుంబాల్లో నింపారు. మిగిలిన కుటుంబాలను కూడా భువనేశ్వరి పరామర్శించి మీకు నేనున్నానంటూ ముందుకు కదులుతున్నారు అని అన్నారు. కార్యక్రమంలో పరుచూరి కృష్ణ, వల్లూరి కిరణ్, ఎస్.పి.సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రజల భవిష్యత్‌కు ప్రధాని మోదీ భరోసా: ధూళిపాళ్ల

- రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని వెల్లడి
- వైసీపీపై ప్రజాగ్రహాన్ని స్పష్టం చేసిన ప్రజాగళం సభ
- సభ భద్రత విషయంలో నిర్లక్ష్యంగా పోలీసులు



అమరావతి, చైతన్యరథం: టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి నిర్వహించిన 'ప్రజాగళం' సభ ద్వారా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఏపీ ప్రజల భవిష్యత్‌కు భరోసా ఇచ్చారని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని మోదీ చెప్పారని అన్నారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రజల కష్టాలు తనకు తెలుసని, వచ్చే ఐదేళ్లు ఎంతో కీలకమైనవని ప్రధాని మోదీ చెప్పారు. ఏపీ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలుస్తోందని, ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపునిచ్చారు. ఆరోగ్య శ్రీ సహా అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటోందని ప్రధాని చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజం.

బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో నభవిష్యత్ అన్నట్టు జరిగింది. మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారు. సభ భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలి. లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం? స్వయంగా ప్రధాని హాజరైన సభ వైపు జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా? పోల్స్ ఎక్కినవారు దిగాలని, వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని స్వయంగా ప్రధానే చెప్పారంటే పోలీసు వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అధికారులను ఏర్పాటుచేసి, జనాన్ని నియంత్రాంచాల్సిన బాధ్యత సీనియర్ పోలీసు అధికారులకు లేదా? మరి ఎందుకు నిర్లక్ష్యం వహించారో తేలాలి.

ప్రధాని భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పోలీస్ బాస్ లు ఎందుకు పట్టించుకోలేదో చీఫ్ ఎలక్షన్ కమిషన్ సమగ్ర విచారణ చేయాలి. జగన్ రెడ్డి ప్రభుత్వంతో పాటు అందులో పనిచేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారని నరేంద్ర అన్నారు.

## గ్రూప్-1 మెయిన్స్ రద్దును సవాల్ చేస్తూ హైకోర్టులో ఏపీ ప్రభుత్వం అప్పీల్




అమరావతి: 2018 నాటి ఏపీ గ్రూప్-1 నోటిఫికేషన్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం, ఏపీపీఎస్సీ హైకోర్టులో అప్పీల్ చేశాయి. దీనిపై మంగళవారం విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. 2018 నాటి గ్రూప్-1 నోటిఫికేషన్ ఆధారంగా ఏపీపీఎస్సీ నిర్వహించిన ప్రధాన పరీక్ష (మెయిన్స్) జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో (చేత్తో దిద్దడం) అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని హైకోర్టు ఇటీవల కీలక తీర్పు ఇచ్చింది. జవాబు పత్రాల మూల్యాంకనానికి రాష్ట్ర ప్రభుత్వం, ఏపీపీఎస్సీ అనుసరించిన విధానం చట్టవిరుద్ధమని తేల్చిచెప్పింది. రెండోసారి, మూడోసారి చేపట్టిన మూల్యాంకనాలూ చట్టవిరుద్ధమని స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో ప్రధాన పరీక్షకు అర్హులుగా పేర్కొంటూ 2022 మే 26న ఏపీపీఎస్సీ జారీచేసిన జాబితాను రద్దు చేసింది. తాజాగా ప్రధాన పరీక్ష నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఏపీపీఎస్సీని ఆదేశించింది. నిబంధనలకు అనుగుణంగా జవాబుపత్రాలను మూల్యాంకనం చేయాలని పేర్కొంది.

# జగన్‌రెడ్డి పాలనలో పోలవరం ప్రాజెక్ట్ విధ్వంసం

- పునరావాసం నిధులు రూ.2,500 కోట్లు దారి మళ్లింపు
- టీడీపీ హయంలో రూ. 11,923 కోట్లు ఖర్చు
- వైసీపీ పాలనలో కేవలం రూ.5,825 కోట్లు మాత్రమే ఖర్చు
- సాగునీటి రంగాన్ని సర్వ నాశనం చేసిన జగన్‌రెడ్డి: దేవినేని ఉమామహేశ్వరరావు

అమరావతి, చైతన్యరథం: రాష్ట్ర విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా గుర్తించబడి 100శాతం నిధులతో కేంద్ర ప్రభుత్వమే నిర్మాణం చేసే పోలవరం ప్రాజెక్టును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూర్ఖత్వం, నిర్లక్ష్యం, దోపిడీతో విధ్వంసం చేశారని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. జాతీయ ప్రాజెక్టు పోలవరాన్ని నాశనం చేసి జాతికి ద్రోహం చేశారన్నారు. బహుళార్థక సాధక ప్రాజెక్టుగా 960 మె.వా. జలవిద్యుత్, 50లక్షల ఎకరాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాగు చేసుకునే వీలు ఉన్న ప్రాజెక్ట్‌ను శంకరగిరి మాన్యాల దారి పట్టించారని అన్నారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ... టీడీపీ అధికారంలోకి రాకముందు పోలవరం ప్రాజెక్ట్‌ను కాలవల మట్టి పనులకే పరిమితం చేశారు. 5 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. కానీ టీడీపీ అధికారంలోకి వచ్చాక 11,923కోట్లు ఖర్చు చేసి ఐదు శాతం కూడా పూర్తికాని పునులను 72 శాతం పూర్తి చేసాం. కానీ జగన్‌రెడ్డి ఈ ఐదేళ్లలో కేవలం 5,825 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు. 15 నెలలు పాటు డయాఫ్రం వాల్ పనులు చేయకుండా ఉద్దేశ్య పూర్వకంగా దెబ్బతీశారు. పోలవరం రివర్స్ టెండరింగ్ డ్రామా ఆడి రూ.730కోట్లు ఆదా చేసానని చెప్పి రూ.4వేల కోట్ల పనుల అంచనాలు పెంచు కున్నారు. నిర్వాసితులను గోదావరిలో ముంచి కేంద్రం ఇచ్చిన డబ్బులను రూ.2,500 కోట్లు నిర్వాసితులకు ఇవ్వకుండా దారి మళ్లించారు. రాష్ట్రానికి ప్రాణధార కావాల్సిన పోలవరం ప్రాజెక్టు జగన్‌రెడ్డి పాలనలో సర్వనాశనం అయ్యిందని అన్నారు.

## రాయలసీమ నీళ్లుకు పక్క రాష్ట్రానికి తరలించిన తెలివితక్కువ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి

కరువు బారిన పడే రాయలసీమను కాపాడాలని హంద్రీనీవా,గాలేరు నగరి, తెలుగుగంగ, ముచ్చుమర్రి, పట్టిసీమ వంటి ప్రాజెక్టుల పనులు పరుగెలెత్తించాం. ఆ పనులు కూడా జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారు. పక్క రాష్ట్రంలో జగన్‌రెడ్డికి సంబంధించిన వ్యక్తిని గెలిపించుకోవాలన్న ఉద్దేశ్యంతో రాయలసీమకు వెళ్లాల్సిన నీటిని పక్క రాష్ట్రానికి ఇచ్చిన తెలివితక్కువ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. సీఆర్పీఎఫ్ కి నాగార్జున సాగర్ డ్యాంను అప్పగించిన ప్రబుద్ధులు వైసీపీ నాయకులు. సంగం, నెల్లూరు బ్యారేజీకి గత ప్రభుత్వాలు పనులు పూర్తి చేస్తే రూ.200కోట్లు ఖర్చుపెట్టి శిలాఫలకాలు వేసుకున్నారు.



## ఉత్తరాంధ్రపై పూర్తిస్థాయి నిర్లక్ష్యం

ఉత్తరాంధ్రలో నాగావళి - వంశధార పనులు ఏమయ్యాయి? ఉత్తరాంధ్రలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. వంశధారి స్టేజ్-2, ఫేజ్ -2లో రూ.871 కోట్లు ఖర్చు పెట్టాం. తోటపల్లి బ్యారేజీకి రూ.236 కోట్లు ఖర్చు పెట్టాం, గజపతి బ్రాంచ్ కెనాల్ కు రూ.48 కోట్లు ఖర్చు పెట్టాం.

ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని జగన్‌రెడ్డి నాశనం చేశారు. పట్టిసీమను నాలుగున్నరేళ్లు పట్టించుకోలేదు. పులిచింతల్లో రూ.1,174 కోట్లు టీడీపీ ఖర్చు చేస్తే జగన్‌రెడ్డి హయంలో గేట్లు కొట్టుకుపోతే పట్టించుకోలేదు. అన్నమయ్య, పింఛా ప్రాజెక్టులు, గుండ్లకమ్మ ప్రాజెక్టులు కొట్టుకుపోతే ఇంత వరకు చర్యలు లేవు. నాగార్జున ఆధునీకరణ పనులకు రూ. 2,495 కోట్లు ఖర్చు పెట్టాం. కాని మీరు కనీసం నీళు కూడా ఇవ్వలేకపోయారు.

ఈ రోజు డ్యాంలు జగన్‌రెడ్డి కనుసన్నల్లో ఉన్నాయా? కేఆర్ఎంబీ విశాఖలో పెట్టామన్నారంటే జగన్ రెడ్డికి బుద్ర ఉందా? రాష్ట్ర రైతాంగానికి జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు? సాగునీటి రంగం మీద జగన్ రెడ్డికి అవగాహన లేదు. 5 ఏళ్లల్లో జగన్ రెడ్డి జలవనరుల ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారు అని దేవినేని ఉమా ధ్వజమెత్తారు.

చైతన్యరథం

# ఓడిపోయే సీట్లు బీసీలకు ఇవ్వడం సామాజిక న్యాయమా జగన్‌రెడ్డి?



- 16,800 స్థానిక సంస్థల పదవులను రద్దు చేసి కొద్దిమందికి సీట్లు ఇవ్వడం ఉద్ధరించడమా?
- కూటమి ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌తో బీసీల్లో భరోసా
- 'ప్రజాగళం' విజయంతో జగన్ వణుకు మొదలైందన్న కొల్లు రవీంద్ర

అమరావతి, చైతన్యరథం: బీసీలకు ఎక్కువ సీట్లు ఇచ్చి అండగా నిలిచామని చెప్పుకునే జగన్‌రెడ్డి.. స్థానిక సంస్థల రిజర్వేషన్ల కుదింపుపై సమాధానం చెప్పాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కోతతో 16,800 పదవులు రద్దు చేసి కొద్దిమందికి సీట్లు ఇవ్వడం ఉద్ధరించడమా అని ప్రశ్నించారు. ఓడిపోయే స్థానాలు బీసీలకు కేటాయించి ఎక్కువ సీట్లు ఇచ్చాననడానికి సిగ్గుపడాలన్నారు. రాయలసీమలో బీసీలకు ఎన్ని సీట్లిచ్చావో చెప్పగలవా అని ప్రశ్నించారు. అక్కడి బీసీలపై జగన్ సామాజిక వర్గీయులు పెత్తనం చెలాయిస్తున్నారన్నారు. పదవుల గురించి మాట్లాడే జగన్ రెడ్డి టీటీడీ, ఏపీఐఐసీ లాంటి సంస్థల్లో బీసీలకు ఏం ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలు ఆ పదవులకు పనికిరారా? అన్నీ రెడ్లకేనా? ఇదేనా సామాజిక న్యాయం అని ప్రశ్నించారు. తన అవినీతి పత్రికలో బీసీల గురించి చెత్త రాతలు రాయడం హేయమన్నారు. బీసీ పథకాలు రద్దు చేశారని, రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని, కార్పొరేషన్లు నాశనం చేశారని విమర్శించారు. వందలాది మంది బీసీల పీకలు కోసి హత్య చేశారని, వేలాది మందిపై అక్రమ కేసులు, దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగు దేశం బీజేపీ జనసేన కూటమి తాజాగా బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని, అధికారంలోకి వస్తే ఏం చేస్తామో చెబుతూ డిక్లరేషన్ విడుదల చేశామని, అది చూసినప్పటి నుండి జగన్‌రెడ్డికి నిద్ర లేకుండా పోయిందని అన్నారు. ఆ డిక్లరేషన్తో తమ బతుకులు మారతాయనే భరోసా బీసీ వర్గాల్లో కలిగిందన్నారు. బీసీలకు మేలు చేసేది, చేయగలిగేది తెలుగుదేశం మాత్రమేనని ప్రజలు తెలుసుకున్నారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక కోల్పోయిన రిజర్వేషన్లను పునరుద్ధరించుకుంటామని, అన్ని నామినేటెడ్ పదవుల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. ప్రతి సామాజిక వర్గానికి న్యాయం చేసి తీరుతామన్నారు. ఆగిపోయిన ప్రతి పథకాన్ని పునరుద్ధరించుతామన్నారు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా బీసీలను ఉన్నత స్థానంలో నిలిపితీరే బాధ్యత కూటమి తీసుకుంటుందన్నారు. జగన్ రెడ్డి ఎన్ని నీతి మాలిన రాతలు రాసినా.. నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు.

### ప్రజాగళం విజయంతో జగన్ వెన్నులో వణుకు

కొల్లు రవీంద్ర మాట్లాడుతూ...ఒకవైపు ప్రజాగళం బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్, మరోవైపు కూటమి బీసీ డిక్లరేషన్‌పై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుండడంతో జగన్ రెడ్డికి వెన్నులో వణుకు మొదలైంది. ప్రజలు లక్షలాదిగా తరలి వచ్చారు. టీడీపీ బీజేపీ జనసేన కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మారు. అందుకు నిదర్శనం.. చిలకలూరిపేటలోని ప్రజాగళం సభ. జాతీయ రహదారిపై సుమారు 20 కిలోమీటర్లకు పైగా వాహనాలు స్తంభించిపోయాయి. సభకు పది లక్షల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. ఇంత భారీగా జరుగుతున్న సభ విషయంలో పోలీసుల వైఖరి, పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. ప్రధాన మంత్రి హాజరయ్యే సభను, అక్కడి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిన బాధ్యత డీజీపీకి లేదా? ట్రాఫిక్ నియంత్రించాల్సిన పోలీసులు, బారికేడ్లు పెట్టి ఆపేయడమేంటి? వాహనాలు కదలనీయకుండా నిలువరించడం వెనుక జగన్ రెడ్డి హస్తం ఉంది. మరోవైపు సౌండ్ సిస్టం వద్ద రక్షణగా ఉండాల్సిన పోలీసులు ఏమైపోయారు? చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాట్లాడినపుడు అడ్డంకులు సృష్టించారు. చివరికి ప్రధాన మంత్రి మాట్లాడినపుడు కూడా మైక్ సమస్య సృష్టించడం జగన్ నీతిమాలిన తనానికి నిదర్శనం. ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడి సభను అడ్డుకోవాలని ప్రయత్నించినా.. వారి తరం కాదు. ఎస్పీజీ, జెడ్ ప్లస్, జడ్, వై ప్లస్, వై క్లాస్ సెక్యూరిటీ కలిగిన ప్రముఖులు హాజరైన సభలో భద్రత ఏర్పాట్లు ఇలాగేనా చూసేది అని ప్రశ్నించారు.

### పద్ధతి మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అయినా, ఇంకా కొంత మంది అధికారులు జగన్‌రెడ్డి అడుగులకు మడుగులొత్తుతున్నారు. అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు తొలగించడంపై ఉన్న శ్రద్ధ, వైసీపీ ఫ్లెక్సీలపై ఎందుకు చూపడం లేదు? ఇళ్లపై అభిమానంతో ఏర్పాటు చేసుకున్న జెండాలను కూడా పీకడం అధికారుల అత్యుత్సాహానికి నిదర్శనం. జగన్ రెడ్డికోసం పని చేస్తున్న అధికారులు పద్ధతి మార్చుకోవాలి. లేకుంటే తీవ్ర పరిణామాలుంటాయి. ఇప్పటి వరకు జగన్ రెడ్డి అడుగులకు మడుగులొత్తి, వైసీపీ జెండాలు మోసిన అధికారులందరినీ హెచ్చరిస్తున్నా. పద్ధతి మార్చుకోకుంటే తర్వాత పరిణామాలకు సిద్ధంగా ఉండండి అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

---

# గౌతమ్ సవాంగ్ బుకాయింపులు ఆపి తక్షణమే రాజీనామా చేయాలి

- గ్రూప్ 1 స్కామ్‌లో అన్నీ ఆధారాలు పరిశీలించే కోర్టు పరీక్షలు రద్దు చేసింది
- మేమిచ్చిన ఆధారాలు చూసి గవర్నర్ సైతం ఆశ్చర్యపోయారు
- నా వద్ద ఉన్న ఆధారాలతో వస్తా.. మీడియా సమక్షంలో సవాంగ్ చర్చకు సిద్ధమా?
- ఏపీపీఎస్సీపై నమ్మకం కోల్పోయిన యువత
- టీడీపీ అధికారంలోకి రాగానే అక్రమాలపై సీబీఐ విచారణ: కొమ్మారెడ్డి పట్టాభిరాం



అమరావతి,చైతన్యరథం: గ్రూప్ 1 మెయిన్స్ వాల్యూయేషన్ మూడు సార్లు జరిగితే ఒక్కసారే చేశామని ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ ఇంకా బుకాయించటం సిగ్గుచేటని, బుకాయింపులు ఆపి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం ధ్వజమెత్తారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత ఐదేళ్లలో అనేక స్కాంలకు పాల్పడ్డ జగన్ ప్రభుత్వం చివరకు గ్రూప్-1 ఉద్యోగాల్ని సైతం తెగనమ్ముకుంది.గ్రూప్ 1 ఉద్యోగాల్లో రూ.150 నుంచి రూ.200 కోట్ల అవినీతి జరిగింది. అక్రమంగా మూడు సార్లు మూల్యాంకనం జరిగిందని అన్నీ ఆధారాలు పరిశీలించే కోర్టు పరీక్షలు రద్దు చేసి 6 నెలల్లో తిరిగి పరీక్ష నిర్వహించి ప్రక్రియ పూర్తి చేయాలని కోర్టు చెప్పింది. "%They action of Respondent Nos.1&2 in conducting second and third valuation of Group-I (Mains) Examination for Notification No.27/2018 is declared as illegal, irregular, arbitrary and violative of Rule 3(ix) of the A.P.P.S.C Rules%" అని కోర్టు స్పష్టంగా చెప్పింది. మరోవైపు మా పార్టీ అధినేత నారా చంద్ర బాబునాయుడు ఈ స్కాంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ స్కాం ఎలా జరిగిందో, ఏపీపీఎస్సీ సెక్రటరీగా సీతారామాంజనేయులు ఎలా అక్రమాలకు పాల్పడ్డారో, సవాంగ్ ఛైర్మన్ అయ్యాక 3వ సారి ఎలా మూల్యాంకనం చేశారో, తప్పుడు అఫిడవిట్లు ఇచ్చి కోర్టులను ఎలా మోసం చేశారో ఇవన్నీ ప్రజల ముందుంచారు.

### తప్పు చేసి నిసిగ్గుగా బుకాయిస్తున్న సవాంగ్

కానీ తప్పు చేసి కూడా నిస్సిగ్గుగా గౌతమ్ సవాంగ్ బుకాయించటం సిగ్గుచేటు. కమీషన్‌పై వచ్చిన ఆరోపణలపై సరైన సమయంలో వివరణ ఇస్తామంటున్నారు. సరైన సమయం ఎప్పుడు సవాంగ్ గారు? మీరు రిటైర్డ్ అయిన తర్వాతా? లేక గవర్నర్ మిమ్మల్ని డిస్మిస్ చేశాకనా? లక్షలాది మంది యువతను రోడ్డున పడేసి ఇంకేం వివరణఇస్తారు? దీనిపై ఎంతోమంది తల్లి తండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పిల్లల్ని చదివిస్తే మీరు ఉద్యోగాలను డబ్బుకు అమ్ముకుంటారా? గవర్నర్ సైతం ఈ స్కామ్‌పై ఆశ్చర్యపోయారు. ఎక్కడ తప్పు జరిగినా తప్పుచేసిన వారికి శిక్ష విధిస్తూ న్యాయాన్ని పరిరక్షించాల్సిన రాష్ట్ర డీజీపీగా బాధ్యతాయుతమైన పదవి నిర్వర్తించిన సవాంగ్ తప్పు చేయటమేకాక నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతారా? ఒక్క క్షణం కూడా సవాంగ్ కి ఆ పదవిలో కొనసాగే అర్హత లేదు.

### అక్రమాలపై పక్కా ఆధారాలు

డిజిటల్ వాల్యూయేషన్ చేసిన తర్వాత సీతా రామాంజనేయులు మరో సారి వాల్యూయేషన్ చేశారని అనేక ఆధారాలున్నాయి. అయినా ఒక సారే వాల్యూయేషన్ చేశామని సవాంగ్ బుకాయించటం దిగజారుడుతనానికి పరాకాష్ట. గ్రూప్ 1 మెయిన్స్ పేపర్ వాల్యూయేషన్ ప్రారంభిస్తున్నామని, అందుకు సంబంధించిన కంట్రోల్ బండిల్ స్లిప్స్‌ని మాకు సప్లై చేయండని డేటాటెక్ మెథడెక్స్ కి 2021 నవంబర్ 25న సీతారామాంజనేయులు లేఖ రాయటం వాస్తవం కాదా? వాళ్లు సప్లై చేసిన కంట్రోల్ బండిల్ స్లిప్స్ కి పేమెంట్స్ కి ప్రొసిడింగ్స్ (29.12.2021) ఇచ్చారు. జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూంకి తరలించాలని అందుకుతగిన పోలీసు భద్రతకావాలని నాటి గుంటూరు ఎస్పీకి 03.12.2021 సీతా రామాంజనేయులు లేఖ రాయటం నిజంకాదా? అసలు మాన్యువల్ వాల్యుయేషన్ జరగకపోతే సీతారామాంజనేయులు ఈ లేఖలు ఎందుకు రాశారు? హాయ్ ల్యాండ్‌లో మాన్యువల్ వాల్యుయేషన్ చేయడానికి వచ్చిన అధికారులకు రూమ్స్‌కి. లంచ్, బ్రేక్ ఫాస్ట్ వీటంన్నిటీ హాయ్ ల్యాండ్ (ఆవాస) రిసార్ట్‌కి రూ.20 లక్షలు చెల్లించటం నిజం కాదా? ఈ వివరాలు ఏపీపీఎస్సీ అకౌంట్ బుక్స్‌లో ఉంటాయి, వీటిని బయటికి తీయగలరా? స్ట్రాంగ్ రూం వద్ద భద్రతకు కర్నూలు నుంచి 32 మంది కానిస్టేబుల్లు 05- డిసెంబర్ నుంచి ఫిబ్రవరి 2022 వరకు పంపిన లిస్ట్ కూడా మా వద్ద ఉంది. వాల్యూ యేషన్ జరగకపోతే అక్కడ కానిస్టుబుళ్లకు డ్యూటీ ఎందుకు వేశారు? వాల్యూయేషన్ జరిగిందో లేదో ఆ కానిస్టేబుళ్లను పిలిచి మాట్లాడుదామా? ఇవే కాకుండా మేం వాల్యుయేషన్ పూర్తిచేశామని దానికి సంబంధించిన పోస్ట్ వాల్యుయేషన్ చేయడానికి రావాలని 2022 ఫిబ్రవరి 2-న డేటాటెక్ మెథడాలజీకి రామాంజనేయులు లేఖ రాశారు. ఇవన్నీ నిజం కాదని చెప్పే ధైర్యం గౌతమ్ సవాంగ్ కి ఉందా? స్పష్టంగా ఇన్ని ఆధారాలుం టే తప్పుచేసి కూడా బుకాయించటం ఏంటి?గ్రూప్ వన్ స్కామ్‌పై ఆధారాలతో సహా నేనుచర్చకు సిద్ధం. తప్పు చేయకుంటే గౌతమ్ సవాంగ్ బహిరంగ చర్చకు రావాలి.

### తక్షణమే సవాంగ్ రాజీనామా చేయాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి అవినీతి బురదలో దొర్లుతుంటే మీరు కూడా బురదలో దొర్లుతారా? జగన్ రెడ్డి వేసే చిల్లరకు కక్కుర్తి పడి మన బిడ్డల ఉద్యోగాలను తెగనమ్ముతారా? కోర్టు తీర్పు వెలవడిన నాడే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాల్సింది. తక్షణమే సవాంగ్ రాజీనామా చేయాలి. గవర్నర్ తొలగించముందే సవాంగ్ రాజీనామా చేస్తే గౌరవ ప్రదంగా ఉంటుంది? ఇన్ని అక్రమాలు జరుగుతున్నా సోమవారం జరుగుతున్న ఏపీపీఎస్సీ పరీక్షలు సవాంగ్ ఛైర్మన్ గా పారదర్శకంగా నిర్వహిస్తారని ఎలా నమ్మాలి? నిన్న లక్షమందికి పైగా అభ్యర్థులు హాజరై రాసిన ప్రిలిమ్స్ వాల్యూయేషన్ లో అవకతలు జరగవని గ్యారెంటీ ఉందా? వీటిని కూడా వేలం పాట నిర్వహించి అమ్ముకోరని యువత ఎలా నమ్మాలి? రాష్ట్రంలోని యువతంతా ఇదే అభిప్రాయం వ్యక్తపరుస్తూ ఏపీపీఎస్సీ ఛైర్మన్ పదవికి సవాంగ్ తక్షణమే రాజీనామా చేయాలని నినదిస్తున్నారు. ఈ స్కామ్ పై ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తూనే ఉంటాం. టీడీపీ అధికారంలోకి రాగానే ఏపీపీఎస్సీ గ్రూప్ 1 స్కామ్ పై సీబీఐ విచారణ జరిపిస్తాం. ఏపీపీఎస్సీపై యువతకు నమ్మకం కలగాలంటే దీనికి బాధ్యులైన వారిని శిక్షించాల్సిందే. రాష్ట్ర యువత జీవితాలతో ఆడుకున్న ఎవరినీ వదలిపెట్టబోమని పట్టాభిరాం హెచ్చరించారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### కనిపించని కుట్ర!

దెయ్యం వేదం వల్లిస్తుందీ అంటే -తెరవెనుక కొంపకూల్చే కార్యక్రమమేదో ఉందనే అర్థం. రాష్ట్రంలోని మైనారిటీల మీద అకస్మాత్తుగా ప్రేమ పొంగుకొచ్చింది పాలక పెత్తందారుకి. టీడీపీ -బీజేపీ పొత్తుతో మైనారిటీల సంక్షేమం ప్రమాదంలో పడిందన్న ప్రచారాన్ని తెరపైకి తెస్తోంది వైసీపీ. నిజానికి ఈ పొత్తుతో ప్రమాదంలో పడింది -వైసీపీ భవిష్యత్! ఆ విషయాన్ని దాచిపెట్టి -ఎన్నికల ముందు మైనారిటీలపై నియంత కనిపించని కుట్రలు పన్నుతున్నాడు. దుర్మార్గ క్రీడకు మైనారిటీల దన్ను ఉండదని జగన్‌కీ తెలుసు. అయినా దుష్టనైజాన్ని బహిరంగపర్చడం వెనక స్వార్థం లేదని అనలేం. 'గద్దెనెక్కే వరకూ దోస్తీ.. గద్దెనెక్కాక కుస్తీ' అన్నది జగన్ విధానం. మైనారిటీలకు ఇది అనుభవైకం కూడా. గత ఎన్నికలలో మైనారిటీల బలం కూడదీసుకుని గద్దెనెక్కిన జగన్ -తరువాత మైనారిటీలపై ఊచకోతకు తెగబడ్డాడు. జగన్ నమ్మకద్రోహం మైనారిటీల మనసును గాయపర్చింది. తీవ్ర క్షోభ మిగిల్చింది. తమను ఓటు బ్యాంకుగా చూశాడే తప్ప, మనుషులుగా గుర్తించిన పాపాన పోలేదన్న విషయం అవగతమైంది. మేకవన్నె పులిని నమ్మినందుకు -మైనారిటీల బతుకు, భవిత చీకటైంది. ఇప్పుడు జగన్‌కు మళ్లీ -మైనారిటీల బలం అవసరం. కొత్త దారిలో వెళ్తే తప్ప వాళ్లను తన దారికి తెచ్చుకోవడం సాధ్యం కాదని తెలుసు. అందుకే -భయభ్రాంతులకు గురిచేసేలా మతం' కుట్రకు తెరలేపుతున్నాడు.

మైనారిటీల బహుముఖ వికాశానికి -పలు సంక్షేమ పథకాలను అమలు చేసింది తెలుగుదేశం ప్రభుత్వం. ఆడపిల్ల పెళ్లి పేద ముస్లిం కుటుంబానికి భారం కాకూడదన్న ఉద్దేశంతో -దుల్హన్ పథకాన్ని తెచ్చింది. దుల్హన్ పథకం కింద తెలుగుదేశం ఇస్తోన్న రూ.50వేలు ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేస్తానని నమ్మబలికాడు జగన్. అదే -2019 ఎన్నికలకు ముందు మైనారిటీలకు జగన్ చేసిన వాగ్దానం -వైఎస్సార్ షాదీ తోఫా. గద్దెనెక్కిన తరువాత -2020 మార్చి నుంచి పథకం అమలుకు ఆశలు చూపాడు. 70వేల మంది లబ్ధిదారులు గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీకి దరఖాస్తులు చేసుకొన్నారు. తరువాతే జగన్ ముసుగుతీశాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పథకాన్ని నిలిపేస్తూ.. 'తోఫా' ఆశల్ని నపా చేశాడు. ముస్లింలకు చెల్లించాల్సిన రూ.632 కోట్ల బకాయిలు ఒక్క వేటుతో రద్దుచేశాడు. 2022లో షాదీ తోఫా అమలుకు వైసీపీ సర్కారు మళ్లీ జీఓ తెచ్చింది. అయితే నిబంధనల చట్రాన్ని బిగించి, ఆరు వడపోతలు అమలు చేసి -లబ్ధిదారులను దారుణంగా కుదించింది. తెలుగుదేశం హయాంలో దుల్హన్ పథకం 40వేల మందికి అందితే.. జగన్ తోఫా అందులో పదోవంతుకీ అందలేదు. మైనారిటీల ఉపప్రణాళిక, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ఇస్లామిక్ బ్యాంక్, హజ్ యాత్రకు ఆర్థికసాయంవంటి కీలక వాగ్దానాలు నియంత ఉక్కుపాదాల కింద నలిగిపోయాయి. మైనారిటీల రేషన్ కార్డుల్లో భారీ కోత కారణంగా పింఛన్లు పోయాయి. సంక్షేమ పథకాలు మాయమయ్యాయి. మైనారిటీలకు రోదనే మిగిలింది.

జగన్ నాణానికి రెండో కోణం -మరీ భయానకం. జగన్ ఫ్యాక్షనిస్టు పాలనలో మైనారిటీల భద్రత చిగురుటాకైంది. అందుకు -అత్యంత భయానక ఉదాహరణ అబ్దుల్ సలాం కుటుంబం కేసు. చోరీ కేసు బనాయించి మానసిక క్షోభకు గురి చేయడంతో సెల్ఫీ వీడియోనే మరణ వాంగ్మూలం చేసుకుని -సలాం భార్యా ఇద్దరు పిల్లలతో రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. తన కూతురి కంటే ఎవరికీ ఎక్కువ మార్కులు రాకూడదంటూ పలమనేరుకు చెందిన వైకాపా కార్యకర్త చేసిన దాష్టీకం- చదువుల తల్లి మిస్బా ఆత్మహత్యకు కారణమైంది. పల్నాడు జిల్లా గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లోని వందలకొద్దీ ముస్లిం కుటుంబాలపై వైకాపా అసురగణాల దాడులు, బాధితుల్ని గ్రామాల్లోకి అడుగు పెట్టనీయని దురాగతాలు తెరమీదికొచ్చాయి. మసీదు భూముల్లో నిర్మాణాలను ప్రశ్నించినందుకు నరసరావుపేటలో షేక్ ఇబ్రహీంను వైసీపీ తోడేళ్లు వేటాడాయి. మైనారిటీలను నమ్మించి గెలిచిన జగన్ -తన వైకాపా మూకలతో సృష్టించిన భయోత్పాతాన్ని మైనారిటీలు ఎప్పటికీ మర్చిపోలేరు. గత ప్రభుత్వ హయాంలో ఉర్దూ వర్సిటీకి పునాదులు పడితే -అసూయా పైశాచికత్వంతో ఆపేయడాన్ని మైనారిటీలు జీర్ణించుకోలేరు. 30వేల ఎకరాలకు పైగా వక్ఫ్‌భూములు జగన్ గుడారంలోని వైసీపీ నేతలే దిగమింగితే -మైనారిటీలు మౌనం వహించాక తప్పలేదు. మైనారిటీల విద్యావికాశానికి కేంద్రమిచ్చిన సాయంతో చంద్రబాబు హయాంలో నిర్మించిన బీటెక్, జూనియర్ కళాశాలలూ అక్కరకు రాకుండా చేయడం చరిత్రనుంచి చెరిపేయలేం. మారణ హోమానికి కారణమైన మేకవన్నె పులి -మతం కుట్రతో మరోసారి మోసానికి ఉపక్రమించడాన్ని మైనారిటీలు ఈసారి గుర్తించకపోరు. జనసేనతో పొత్తు సమయంలో కుల రాజకీయం చేసి బోల్తాపడ్డ జగన్, ఇప్పుడు బీజేపీతో పొత్తు అనంతరం మత రాజకీయానికి తెరతీస్తున్నారని చంద్రబాబు వ్యాఖ్యను అర్థం చేసుకోలేకపోరు. మైనారిటీలపై కనిపించని కుట్రను ఛేదించాలంటే.. వైసీపీ వేటుకు మైనారిటీ ఓటుపడాలి!

## మాటకు మాట



**ఎన్డీయేలో మీరంతా ఎందుకు చేరారో ప్రజలకు సమాధానం చెప్పాలి: మార్గాని భరత్**



కామన్‌మేన్: ఢిల్లీలో బీజేపీ దగ్గర మోకరిల్లుతూనే.. రాష్ట్రంలో ఎందుకు డ్రామా కడుతున్నాడో జగన్ చెప్తాడా, చెప్పగలడా? పనికిరాని ప్రశ్నలతో టైం వేస్ట్ చేయకుబాసూ..

**మా.భ: ఈ మూడు పార్టీలది అక్రమ కలయిక.**

కా.మే: పచ్చకామెర్లు వచ్చినోడి కళ్లకు..

**మా.భ: మీరంతా ఆంధ్ర రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు.**

కా.మే: దొంగే.. దొంగా దొంగా అనడమంటే ఇదే.

**మా.భ: పోలవరం పూర్తి చేయలేదు.**

కా.మే: బుర్రతక్కువ భరత్ అనేది అందుకే. విధ్వంస పాలకుడి చేతిలోపడి పోలవరం బోరుమంటోంది వెళ్లిచూడు. 75శాతం పూర్తయిన ప్రాజెక్టును గోదారికి వదిలేసిన వైసీపీకి -పోలవరం పేరెత్తే అర్హత ఉందా? ఉంటుందా?

**మా.భ: చిలకలూరిపేటలో ప్రతిపక్షాల బహిరంగ సభ అపశకునం..**

కా.మే: ప్చ్, పక్షాలకు వైసీపీ ఏదుపు తగిలిందన్నమాట.

**మా.భ: విశ్వసనీయతకు చంద్రబాబు జీవితంలో చోటుందా?**

కా.మే: కంగారుపడకు. వైసీపీకి రాష్ట్రంలోనే చోటుందని రోజు దగ్గరపడింది.

## నవతరం నినాదం

# జగన్‌కు రిటర్న్ గిఫ్ట్!

**యువతరం భగ్గుమంటోంది. ఇచ్చిన హామీలు నెరవేర్చపోతే కాలర్ పట్టుకోమని ప్రతిపక్ష నేతగా జగన్ చెప్పిందే -చేసి చూపించాలనుకుంటున్నారు. రాష్ట్రంలో ఉద్యోగ విప్లవానికి నాంది పలుకుతానని -అధికారం కోసం అడ్డమైన అబద్ధాలు చెప్పాడు జగన్. ఆయన మాటల్ని యువత నమ్మింది. ఓట్లేసింది. జగన్ గద్దెనెక్కిన వెంటనే.. యువతరానికి ఇచ్చిన మాట మర్చిపోయాడు. అబద్ధపు హామీల ఒట్టు తీసి గట్టుమీద పెట్టాడు. మాట నిలబెట్టుకోకపోవడం మాట అటుంచి.. ఉన్న ఉపాధి అవకాశాలపైనా దెబ్బకొట్టాడు. నిరుద్యోగులు ప్రశ్నించిన ప్రతిసారీ -సాకులు చెప్తూ పబ్బం గడిపేశాడు. ఉద్యోగాల కోసం పొరుగు రాష్ట్రాలకు పోతున్న పిల్లలకూ గండికొట్టాడు. మన రాష్ట్రంలోనే మంచి ఉద్యోగాలు వచ్చేలా చూస్తానని నమ్మబలుకుతూ వచ్చిన జగన్ -చివరకు రిక్తహస్తాన్ని చూపించడాన్ని నిరుద్యోగులు, నవతరం యువతా జీర్ణించుకోలేకపోతోంది.**

**తమ బతుకులమీద కొట్టిన జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు నవతరం యువత ఓటుకు పదును పెడుతోంది.**



సర్కారీ కొలువులు నింపలేదు. ఐటీ కంపెనీలను నిలవనివ్వలేదు. పరిశ్రమలను రానివ్వలేదు. ఉపాధి మార్గాలను చూపించలేదు. యువతరం -రాష్ట్రం వదిలి పోవాల్సిన దుస్థితి తెచ్చాడు జగన్. అందుకే -జగన్‌ను రాష్ట్రం నుంచే తరిమి కొట్టేందుకు సన్నద్ధమవుతోంది యువత. వాళ్లకున్న ఒకే ఒక్క ఆయుధం -ఓటు. దాన్నే ప్రయోగించబోతోంది.

**బతుకులతో చెలగాటం!**

కాస్త డబ్బు ఖర్చయినా -పిల్లలను పెద్ద చదువులు చదివిస్తే వాళ్ల జీవితాలు బాగుపడతాయన్న ధోరణి ఇప్పుడు అన్ని వర్గాల కుటుంబాల్లోనూ కనిపిస్తోంది. పేద, మధ్యతరగతి అన్న భేదం పక్కనపెట్టి.. అప్పోసప్పో చేసి పిల్లలను చదివిస్తున్నారు. తగిన కొలువుల్లో బిడ్డలు కుదురుకుంటే -పడిన కష్టం అదే తీరిపోతుందని అమ్మానాన్నలు ఆశపడతారు. కాని -పిల్లల చేతుల్లోకి డిగ్రీలొచ్చి ఏళ్లు గడుస్తున్నా కొలువులు దొరక్కపోతే? తల్లిదండ్రులు, పిల్లలు.. మొత్తంగా ఆయా కుటుబాలే నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోతాయి. గడచిన ఐదేళ్లలో ఏపీలో అటువంటి దయనీయ దౌర్భాగ్యస్థితిని సృష్టించాడు జగన్‌రెడ్డి. అభివృద్ధి రథాన్ని నిర్లక్ష్యం గాటన కట్టేసిన జగన్ -యువతకు ఉపాధి అవకాశాలను గాలికొదిలేశాడు. ఖాళీగా ఉన్న సర్కారీ కొలువులనూ భర్తీ చేయలేదు. యువతరం కలలను పట్టించుకోలేదు. అందుకే -గ్రాడ్యుయేట్లలో నిరుద్యోగులు అధికంగావున్న రాష్ట్రాల్లో ఏపీ నెంబర్ వన్ అయ్యింది. ఆంధ్రప్రదేశ్లోని గ్రాడ్యుయేట్లలో 24శాతం మంది నిరుద్యోగులే. పక్కనున్న తెలంగాణ కంటే, ఉద్యోగ కల్పనలో దేశంలోనే హీనస్థితిలోవున్న బీహార్, ఒడిశా, ఉత్తర్‌ప్రదేశ్ వాటికన్నా ఏపీ పరిస్థితి దిగజారిపోయిందంటే అతిశయోక్తి కాదు.

పుష్కలంగా సహజ వనరులు, ప్రభావవంతమైన మానవ వనరులు కలిగిన ఏపీని అధోగతికి తీసుకెళ్లింది జగన్ అసమర్థ పాలనా విధానం. జగన్ -కక్షపూరిత రాజకీయాలు, వివక్షాపూరిత విధానాలు, మతిమాలిన పనులే ఏపీని భ్రష్టుపట్టించాయి. ధ్వంసరచనే తప్ప దార్శనికతకు అర్థం తెలియని జగన్ పాలన మూలంగా రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం పూర్తిగా దెబ్బతింది. ఫలితంగా యువతకు ఉపాధి ద్వారాలు మూసుకుపోయాయి.

ఏపీలో ఐటీ-టీపీవో రంగాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో.. ఆ రంగాల్లో కొలువులు వెతుక్కున్న వారి సంఖ్య నామమాత్రం. దీనికి కారణం- జగన్ పెడసరపు పాలనే. నవ్యాంధ్ర ఆవిర్భావ సమయంలో -చంద్రబాబు కృషి కారణంగా ఏపీలో ఐటీ రంగం వేళ్లూనడం మొదలైంది. అదే సమయంలో జగన్ గద్దెనెక్కాడు. ఐటీని అటకెక్కించాడు. ఇటు యువతకు ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. అటు రాష్ట్రానికి ఆ రంగం నుంచి రావాల్సిన రాబడీ తగ్గింది. ఐటీ కంపెనీలను ఏపీకి తెచ్చేందుకు డిజిగ్నేటెడ్ టెక్నాలజీ పార్క్ విధానాన్ని పాటించాడు చంద్రబాబు. ఆయా సంస్థలు కల్పించే ఉద్యోగాలను బట్టి నగదు ప్రోత్సాహకాలనూ అందించారు. మూర్ఖత్వపై జగన్ ఈ విధానాన్ని రద్దు చేయడంతో చిన్న, మధ్యతరహా ఐటీ కంపెనీలు మూతపడ్డాయి. పెద్ద కంపెనీలైన ఐబీఎం, హెచ్ఎస్‌బీసీ సైతం జగన్ జమానాలోనే ఏపీకి వీడ్కోలు పలికేశాయి. దేన్నయినా సరే నాశనం చేయడమే తప్ప, నిర్మించడం, నిలబెట్టడం జగన్‌కు తెలీని విద్య. అందుకే -సీఎం పీఠం ఎక్కగానే విశాఖపట్నంలోని 'స్టార్టప్ విలేజ్‌'కి రాంరాం చెప్పేశారు. దాంతో అంకుర సంస్థలెన్నో కుదేలయ్యాయి. కొత్త ఉద్యోగాల వెల్లువను సృష్టించని జగన్- తన పెడపోకడలతో ఉన్నవాటినీ నాశనం చేశాడు. మొత్తంగా -యువత భవితను జగన్ చిదిమేశాడు.

జగన్ కక్షపూరిత ధోరణి కూడా -యువత బతుకుమీద శాప సంతకం చేసింది. తెలుగుదేశం హయాంలో మొదలుపెట్టిన విద్యార్థులకు నైపుణ్య శిక్షణా ప్రాజెక్టుకూ జగన్ అసూయతో పాతరేశారు. చంద్రబాబు మీద దుగ్ధతో సీమెన్స్ ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటైన నైపుణ్య కేంద్రాలకు తాళాలు వేయించారు. రెండు లక్షల మందికి పైగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించిన సీమెన్స్‌ను నాశనం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగు నింపిన ప్రాజెక్టుపై బురదజల్లిన జగన్, చంద్రబాబు మీద విపరీత మనస్తత్వంతో విద్యార్థులకు తీరని అన్యాయం చేశాడు. పైగా -విశాఖపట్నం, తిరుపతిల్లో ఏర్పాటు చేస్తానన్న నైపుణ్య విశ్వవిద్యాలయాలను గాలికొదిలేశారు? యువత మేలుకోసం ఉపాధి కల్పన కార్యాలయాలను మోడల్ కెరీర్ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలన్న కేంద్ర ప్రభుత్వ సమున్నతాశయాన్నీ జగన్ నీరుగార్చాడు.

అలాగే -అధికారం కోసం అబద్ధాలను రంగరించిన జగన్.. గద్దెనెక్కగానే తూచ్ అన్నాడు. నిరుద్యోగ యువత ఆశలతో ఆటలాడాడు. అదే సమయంలో కక్షసాధింపు చర్యలకూ దిగాడు. 'మనం అధికారంలోకి రాగానే చేయబోయే మొట్టమొదటి పని ఏమిటంటే.. ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ ఇవ్వడం' అని ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా యువతకు వాగ్దానం చేశాడు జగన్. సీఎం అయిన ఆయన- సొంత అజెండాతో విధ్వంసానికి ఉపక్రమించాడు.

అలాగే -అధికారం కోసం అబద్ధాలను రంగరించిన జగన్.. గద్దెనెక్కగానే తూచ్ అన్నాడు. నిరుద్యోగ యువత ఆశలతో ఆటలాడాడు. అదే సమయంలో కక్షసాధింపు చర్యలకూ దిగాడు. 'మనం అధికారంలోకి రాగానే చేయబోయే మొట్టమొదటి పని ఏమిటంటే.. ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ ఇవ్వడం' అని ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా యువతకు వాగ్దానం చేశాడు జగన్. సీఎం అయిన ఆయన- సొంత అజెండాతో విధ్వంసానికి ఉపక్రమించాడు. ఎన్నికలకు ముందు మాటిచ్చినట్లు- ఏపీపీఎస్సీ ద్వారా రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయనేలేదు. గద్దె దిగాల్సిన సమయం వచ్చేసరికి -యువతరాన్ని మళ్లీ మచ్చిక చేసుకోడానికి దగా డీఎస్సీ నోటిఫికేషన్‌కు నడుంగట్టాడు. తామిచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చామని సొంత డబ్బా కొట్టుకుంటున్న జగన్‌ను -సరైన దెబ్బ కొట్టేందుకు యువతరం పగతో రగిలిపోతోంది.

**-మహో**

**ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ఇస్తానన్న వాగ్దానాన్ని జగన్ పాతాళానికి పాతేశాడు. తనను గద్దెనెక్కిస్తే -ఆరు నెలల్లో కడప స్టీల్ ఫ్యాక్టరీ పనులు ప్రారంభించి.. మూడేళ్లలో పూర్తిచేసి.. 10మందికి ఉద్యోగాలు పంచేస్తానని పలికిన ప్రగల్భాలను నెరవేర్చలేదు. 2020లో చేసిన పోలీస్ ప్రామిస్‌లనూ అబద్ధాల నాల్కతో తుడిచేశాడు. ఏటా 6.5వేల పోలీస్ ఉద్యోగాలు భర్తీ చేస్తానన్నది అప్పటి మాట. మదమతో సహా మాటనూ తిప్పేశాడు జగన్. మెగా డీఎస్సీని ఊరించి నిరుద్యోగులను నిలువునా మోసం చేశాడు. సకాలంలో నియామకాలు చేపట్టని కారణంగా యువతీ యువకులకు సర్కారీ కొలువులకు వయసు దాటిపోయింది. అటు పరిశ్రమలను చావుదెబ్బ తీసి, ఇటు ప్రభుత్వ ఉద్యోగాలపై మోసం చేసిన జగన్‌కు -ఆ బాధ ఎంత భయానకంగా ఉంటుందో ఎన్నికల ఓటమితో రుచి చూపేందుకు యువత సన్నద్ధమవుతుంది.**

# వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై దాడులు పెరిగాయి

- శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు
- డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం



విజయనగరం (చైతన్యరథం): వైకాపా ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు వంటివి విపరీతంగా పెరిగాయని, మహిళలకు రక్షణ కల్పించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచన మేరకు తెలుగు మహిళా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 48వ, 50వ డివిజన్‌లలో "డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. అదితి విజయలక్ష్మి మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తరువాతే మహిళలకు గుర్తింపు వచ్చిందని, మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారని, చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం, తరువాతనారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేసారని, గ్యాస్ కనెక్షన్లు వంటివి ఇచ్చారని తెలిపారు.ఇటీవల అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం జనసేన పార్టీలు ఉమ్మడిగా ప్రకటించిన "కలలకు రెక్కలు" అనే సరికొత్త పథకం గురించి చెబుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం అని వివరించారు. వైకాపా ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు వంటివి విపరీతంగా పెరిగాయని, మహిళలకు రక్షణ కల్పించడం లో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. అందుచేత మహిళలకు రక్షణ కల్పించి వారిని అన్ని రంగాలలో ముందుకు నడిపించే విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుకి మీరంతా మద్దతు తెలుపుతూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని మహిళలందరికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా కమిటీ సభ్యులు సువ్వారి అనురాధ బేగం, పత్తిగిల్లి సూర్యకుమారి, కంది శమంతకమణి, ఆల్తి రాధా, పద్మలత, ఝాన్సీ, వెలిచేటి మణి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం !



- నియోజకవర్గ సమస్యలు ఏనాడు పట్టించుకోని పుష్పశ్రీవాణీ

కురుపాం (చైతన్యరథం): వైసీపీ ఎమ్మెల్యే పుష్పశ్రీవాణీతో నియోజకవర్గానికి ఎటువంటి లాభం లేదని, ప్రజా సమస్యలను గాలికొదిలేసి టిక్ టాక్ షోలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని టీడీపీ నేత తోయక జగదీశ్వరి వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని ఏనాడు ఆమె పట్టించుకోలేదని అన్నారు. వైసీపీపై నమ్మకం లేకనే నేడు అనేక మంది టీడీపీలో చేరుతున్నారని అన్నారు. సోమవారం గుమ్మలక్ష్మిపురం మండలం జర్న పంచాయతీ చోరుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సెంబు ఆధ్వర్యంలో సుమారు 60 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి తోయక జగదీశ్వరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలోని సమస్యలపై దృష్టిసారించి అభివృద్ధి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించాలని ఆమె కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మినీ మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందిస్తామని అన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని ఆమె వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త కద్రక మల్లేష్, మండల అధ్యక్షులు పాడి సుధాకర్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కె.దాసు, మాజీ ఎంపీటీసీ సెంబు, మాజీ సర్పంచ్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజాగళం" ఘన విజయం.. కూటమిదే అధికారం

- పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున



విజయనగరం (చైతన్యరథం): జగన్ రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆంధ్రప్రదేశ్ నిర్ణయించుకుంది. వైకాపా ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజాగళం సభకు లక్షల్లో జనం వచ్చి తమ మద్దతు తెలిపారని నాగార్జున అన్నారు. జగన్‌రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ సర్వనాశనం అయిందని, వైఎస్సార్ సీపీ, కాంగ్రెస్ పార్టీలు వేరు కాదు. ఈ రెండు పార్టీలు ఒకే కుటుంబానికి చెందినవి, జగన్ రెడ్డి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు, జగన్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపాలి. రాష్ట్రంలోని వైకాపా మంత్రులు అవినీతిలో పోటీ పడుతున్నారని, జగన్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని వారికి అర్థమైందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 72% పూర్తి చేస్తే 2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్‌ను అడ్డుకుంది. వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ అధ్వాన్నంగా మారాయి. జగన్ పాలన ఆర్థిక దుర్వినియోగం, అవినీతిలకు మారుపేరుగా మారింది. కలెక్టరేట్ కార్యాలయాలు, రైతు బజార్ భవనాలు, ప్రభుత్వ కళాశాలలతో సహా అనేక ప్రభుత్వ ఆస్తులను జగన్ ప్రభుత్వం తనఖా పెట్టింది అని విమర్శించారు. రాబోయో ఎన్నికల్లో తెదేపా జనసేన భాజపా కూటమి ఘన విజయం సాధిస్తుందని, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో తెదేపా జనసేన భాజపా కూటమి అధికారంలోకి రాబోతున్నాయని కిమిడి నాగార్జున తెలిపారు.

## నల్లమిల్లి ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరికలు



అనపర్తి (చైతన్యరథం): అనపర్తి మండలం రామవరంలో అనపర్తి సావరంకి చెందిన పలువురు వైసీపీ నాయకులు సోమవారం నియోజకవర్గ టీడీపీ నేత నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసీపీ పాలనను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, కాబట్టే వైసీపీని వీడి నేడు టీడీపీలో చేరుతున్నారని అన్నారు. జగన్‌రెడ్డి పని అయిపోందని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి సావరం గ్రామ నాయకులు, కార్యకర్తలు, అనపర్తి మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోళ్లపాడు మాజీ సర్పంచ్ వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



సత్తెనపల్లి (చైతన్యరథం): ముప్పాళ్ల మండలం గోళ్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ ఓబ్బాని కుమారి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి, నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో కుటుంబ సమేతంగా చేరారు. ఆమెకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయం

- గడపగడపకు శంఖారావంలో పాల్గొన్న తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దిగిపోతేనే అన్ని వర్గాలకు కష్టాల నుంచి విముక్తి లభిస్తుందని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి తెలిపారు. గడపగడపకు శంఖారావం కార్యక్రమంలో భాగంగా సోమవారం బాపులపాడు గ్రామంలో ఇంటింటా టీడీపీ-జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరమాచనేని సత్యప్రసాద్, వడ్డిల్లి లక్ష్మి, యలమంచిలి వెంకటేశ్వరరావు, గార్లపాటి రాజేశ్వరరావు, కోమర్తి సాయి, సత్యనారాయణ, తమిరి రమేష్, కడవకొల్లు నాగరాజు, వీరమాచనేని బుజ్జి, తాడిశెట్టి శ్రీను, చెరుకూరి హరికృష్ణ, కడవకొల్లు రాజేష్, గుమ్మడి శేషగిరిరావు, చెరుకూరి రాము, పిన్నమనేని లక్ష్మి, షాహిదా, ప్రసన్న పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ వచ్చినా ఆగని కాకాణి దోపిడీ

- మొగళ్లూరు ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా అక్రమ మైనింగ్
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని మీడియాకు చూపించిన మాజీ మంత్రి సోమిరెడ్డి

సర్వేపల్లి (చైతన్యరథం): ఎన్నికల కోడ్ వచ్చినా నియోజకవర్గంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దోపిడీ మాత్రం ఆగడం లేదని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పొదలకూరు మండలం, మొగళ్లూరు ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా అక్రమ మైనింగ్ కు పాల్పడుతున్న వైనాన్ని సోమిరెడ్డి ఎండగట్టారు. సోమవారం అక్రమ మైనింగ్ జరుగుతున్న ప్రాంతంలో ఆయన పర్యటించారు. కాకాణిగోవర్ధన్ రెడ్డికి చెందిన వాహనాలను ఆయన అడ్డుకున్నారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ... అక్రమ మైనింగ్ కు పాల్పడుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డి రూ.4 వేల కోట్లు దోచుకున్నారని అన్నారు. అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని ఫిబ్రవరి 12నే మా నాయకులు స్పందనలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారని అన్నారు. ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా కలెక్టర్ తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. బ్లాస్టింగ్ తో లోతైన గుంతలు చేయడంతో పాటు కనిపించకుండా మట్టికట్టలు వేసి అక్రమాలకు పాల్పడుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని సోమిరెడ్డి మండిపడ్డారు. అక్రమ మైనింగ్ యథావిధిగా సాగుతోందని, జీపీఎస్ ఆధారిత ఫొటోలతో సహా కలెక్టర్‌కు పంపడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఇప్పుడు మైనింగ్ అధికారులను పంపామంటున్నారు. రెవెన్యూ శాఖ ఏం చేస్తోంది? ఒక సామాన్యుడు ఇంటి అవసరాలకు ట్రక్కుతో మట్టి తీసుకెళుతుంటే నాన్ బెయిలబుల్ కేసు పెట్టి వెంటాడుతున్న అధికారులు... ఇప్పటికే వరదాపురంలో వందల కోట్ల దోపిడీ జరిగితే ఎందుకు చర్యలు తీసుకోవడ లేదని ప్రశ్నించారు. మొగళ్లూరులో జరుగుతున్న అక్రమ మైనింగ్ దందాను మొత్తం వీడియో రికార్డింగ్ చేశాం. ఒక్క రాయిని ఇక్కడి నుంచి దాటించినా ఊరుకునే ప్రసక్తే లేదు. ప్రతి ఆధారాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళుతున్నామని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు.



## టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



**- కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడి**

**శ్రీ సత్యసాయి జిల్లా (చైతన్యరథం) :** వచ్చే ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వైసీపీ నుంచి టీడీపీలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు వెల్లడించారు. సోమవారం జిల్లాలోని మండల హెచ్.టీ హళ్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కే.ఈరన్న ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఈరన్న పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రాభివృద్ధి లేదని, రాయలసీమను సీఎం జగన్ ఎడారిగా మార్చారని ఆరోపించారు. న్యాయరాజధానిగా కర్నూలును ప్రకటించిన ఆయన ఇంతవరకు ఊసే లేదన్నారు. రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సి అవసరం ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేయాలని ఈరన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోజు రోజుకు ఖాళీ అవుతున్న వైసీపీ



**- జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం : గౌరు చరితరెడ్డి**

**పాణ్యం (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ ను పూర్తిగా నాశనం చేసిన జగన్ ను ఇంటికి సాగనంపాలని గౌరు చరితరెడ్డి వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్ల్ టీడీపీ కూటమి విజయం సాధించడం ఖాయమని అన్నారు. సోమవారం కల్లూరు అర్బన్ 32వ వార్డు ముజఫర్ నగర్ కు చెందిన వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి గౌరుచరితరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాణ్యంలో వైసీపీ రోజు రోజుకు ఖాళీ అయిపోయిందని, ప్రశ్నించిన వారిని వేధించడమే జగన్ పని అన్నారు. ప్రజా సేవకు అంకితమైన ఎవరినైనా పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు. అహంకారంతో రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశారని విమర్శించారు. జగన్ విధానాలు నచ్చకే సొంత ఎంపీలు, ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసే పరిస్థితికి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం వార్డ్ ఇన్‌ఛార్జ్ టైలర్ నాగరాజు, ఖాజా బందే నవాజ్, కల్లూరు మండల అధ్యక్షుడు డీ.రామాంజనేయులు, డీ. రామాంజనేయులు, శేఖర్ చౌదరి, నరేష్ కుమార్‌రెడ్డి, రవి ప్రకాష్‌రెడ్డి, కోటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరికలు



**కోడుమూరు (చైతన్యరథం):** నియోజకవర్గ కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైసీపీ నాయకులు, కార్యకర్తలు కర్నూల్‌లోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డి విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

విష్ణువర్ధన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# పూడికతీతతో పెరిగిన చెరువుల సామర్థ్యం

**– టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం (చైతన్యరథం) :** శతాబ్దాల చరిత్ర కలిగిన కనేకల్లు చిక్కణ్ణేశ్వర చెరువులో పూడికతీత పనులను తన హయాంలో చేపట్టామని రాయదుర్గం టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా కనేకల్లు చెరువుపై సోమవారం ఆయన 49వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. వందల ఏళ్ల కిందట నిర్మించిన చెరువులో పూడిక పేరుకుపోయి నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయిందన్నారు. తద్వారా ఆ చెరువు ఆయకట్టు అవసరాలు తీరక రైతులు ఇబ్బందులకు గురయ్యేవారన్నారు. టీడీపీ హయాంలో చెరువులో పూడిక తీత పనుల కోసం రూ.2 కోట్లు మంజూరు చేశామన్నారు. చాలావరకు పనులను చేశామన్నారు. కనేకల్లు ప్రాంత రైతుల విజ్ఞప్తి మేరకు రెండో పంటకు సాగునీరు అందించడం కోసమే పూడిక తీతపై ప్రత్యేక చొరవ తీసుకున్నామన్నారు.

రైతుల కోసం వేదవతి నది గర్భంలో సబ్ సర్ఫేస్ డ్యాములను కూడా నిర్మించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక చెక్ డ్యాంలతో పాటు పంట కుంటలను నిర్మించామని తెలిపారు. రైతు మేలు కొరకు చంద్రబాబు ఆశీస్సులతో ఆనాడు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు.

ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం రైతు బాగు కోసం ఒక్కటైన మంచి చేసిందా అని ప్రశ్నించారు. రైతు సంక్షేమ పథకాలన్ని రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డి రైతు ద్రోహిగా చరిత్రలో శాశ్వత స్థానాన్ని దక్కించుకున్నాడని ఆయన దుయ్యబట్టారు. రైతు ఓట్లతో రాజ్యమేలుతున్న జగన్ రెడ్డి రైతులను నిలువునా ముంచుతున్నాడన్నారు.

రెండు నెలల్లో జరిగే సాధారణ ఎన్నికల్లో వైసిపిని గద్దె దించే అవకాశం ప్రజలకు వచ్చిందన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి

**- టీడీపీ నేత భూపేష్ సుబ్బరామిరెడ్డి వ్యాఖ్య**



**జమ్మలమడుగు (చైతన్యరథం):** టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని నియోజకవర్గ టీడీపీ నేత భూపేష్ సుబ్బరామిరెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం కొండాపురం మండలం, ఎస్.తిమ్మాపురంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ... మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15,000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి- సంక్షేమం చంద్రబాబు రెండు కళ్లులా చూసుకునేవారని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దేవగుడి నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, తిమ్మాపురం గ్రామ నాయకులు, ఎస్.బాబురెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ రమణమ్మ, సర్పంచ్ వెంకట ప్రతాపడు, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం : టీడీపీ నేతలు

**- ప్రజాగళం ఘనవిజయం... కూటమిదే అధికారం**



**రాజంపేట (చైతన్యరథం):** వైకాపా అవినీతి అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వనాశనం అయిందని పార్లమెంట్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ.. వైయస్సార్సీపి,కాంగ్రెస్ పార్టీలో వేరు కాదని,రెండు పార్టీలు ఒకే కుటుంబానికి చెందిన వాని వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని జగన్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపాలని,వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వైకాపా మంత్రులు అభివృద్ధిలో కాకుండా అవినీతిలో పోటీపడుతున్నారని, వైకాపా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని వారికి అర్థమైంది అన్నారు. అదేవిధంగా రాజంపేట మండల పార్టీ అధ్యక్షులు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 72% పూర్తి చేసిందని,2019 అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పూర్తిగా పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందని వైయస్సార్సీపి హయాంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులు అన్ని అధ్వానంగా మారాయన్నారు. కలెక్టరేట్ కార్యాలయాలు,రైతు బజార్ భవనాలు,ప్రభుత్వ కళాశాలలతో సహా అనేక ప్రభుత్వ ఆస్తులను వైసీపీ ప్రభుత్వం తనకా పెట్టిందని ఇరువురు నాయకులు విమర్శించారు. రాబోయే ఎన్నికలలో తెదేపా, జనసేన,భాజాపా కూటమిదే విజయమని కేంద్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్ సతీష్ కుమార్ రాజు,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ నియోజకవర్గ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తు చంద్రన్నతోనే సాధ్యం!

- ఫ్యాన్‌కు ఓటు వేస్తే ఏపీలో మళ్ళీ రాక్షస పాలనే
- సైకిల్‌కు ఓటు వేయండి..చంద్రన్న సుపరిపాలన పొందండి
- నల్లమాడ మండలం ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పల్లె



**పుట్టపర్తి (చైతన్యరథం):** భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే చంద్రబాబును ఏపీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం నల్లమాడ మండలం లోని రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో రామాపురం, రెడ్డి పల్లి నేరాలంక తాండ ,రెడ్డికుంట తాండ ,బాపున కుంట గ్రామాల్లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అంతకు ముందు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డికి గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. టీడీపీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ... రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. మన పిల్లల భవిష్యత్తు కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో నడవాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. అభివృద్ధిలో మన రాష్ట్రం ఇప్పటికే 50 ఏళ్లు వెనక్కి పోయిందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని మళ్ళీ పొరపాటున ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయకుండా రాక్షస పాలనకు అంతం పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ ఎన్నికలు ఎంతో కీలకమని ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేసి టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేలా సైనికుల్లా పనిచేయాలని పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

# వసూల్ బ్రదర్స్ నియంత పోకడలకు నిదర్శనమే చేరికలు : కేశినేని చిన్ని

**- వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన పట్టణ వైసీపీ కౌన్సిలర్లు..**

విజయవాడ (చైతన్యరథం) : వసూల్ బ్రదర్స్ నియంత పోకడలకు నిదర్శనమే స్వచ్ఛందంగా ఈ తెలుగుదేశం పార్టీలోకి చేరికలని విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాద్ (చిన్ని) అన్నారు. గురు నానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయం నందు నందిగామ పట్టణానికి చెందిన 4వ వార్డు వైసీపీ కౌన్సిలర్ మారం అమరయ్య,13వ వార్డు కౌన్సిలర్ గద్దె శేషు కుమారి, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ సోషల్ మీడియా కో కన్వీనర్ గద్దె రమేష్, వైసీపీ నేతలు గద్దె నరసింహారావు, మారం రమేష్ వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేయగా పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతల బృందం, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, తెదేపా,భాజపా,జనసేన పార్టీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్యతో కలిసి వారికి పార్టీ కండువా కప్పి విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాద్ (చిన్ని) పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కేశినేని చిన్ని మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలోకి ఈ వలసలపర్వం ఇంతటితో ఆగదని, వసూల్ బ్రదర్స్ నియంత పోకడలకు నిదర్శనమే స్వచ్ఛందంగా ఈ తెలుగుదేశం పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. కౌన్సిల్ సమావేశాలలో కౌన్సిలర్ల హక్కులను కూడా కాలరాస్తూ మొండితోక సోదరులు చేసిన అరాచకాలు లెక్కలేనన్ని.. నందిగామ మున్సిపల్ మహిళ చైర్మన్ ను ఈ అధికార పార్టీ



మొండితోక సోదరులు ఎంత అవహేళనకు గురి చేశారో నందిగామ ప్రజానీకానికి అంతా సుపరిచితమే అని ఆయన గుర్తు చేశారు. మే 13తో తాడేపల్లి ప్యాలెస్ గోడలు బద్దలు కానున్నాయి.. తాడేపల్లి ప్యాలెస్ పిల్లికి ముచ్చెమటలు పడుతున్నాయి. నిన్న చిలకలూరిపేట బొప్పూడి వేదికగా జరిగిన బహిరంగ సభతో గొడ్డలి పోటు అబ్బాయికి ప్రజాగళం సభ గుండెపోటుగా మారిందన్నారు. రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి తెలుగుదేశం పార్టీ,భాజపా, జనసేన పార్టీల ఉమ్మడి కూటమిని గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని కోరుకుంటున్నారు.

## ప్రజాగళం" ఘన విజయం.. కూటమిదే అధికారం

**- ధీమా వ్యక్తం చేసిన మాజీ మంత్రి నెట్టెం రఘురామ్**



జగ్గయ్యపేట (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధమైయారని, ప్రజాగళం సభకు లక్షల్లో జనం వచ్చి తమ మద్దతు తెలడం శుభసూచికమని మాజీమంత్రి నెట్టెం రఘురాం వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కూటమిదే అధికారం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి హయాంలో ఏపీ సర్వనాశనం అయిందని, రాష్ట్రంలోని వైసీపీ మంత్రులు అవినీతిలో పోటీ పడుతున్నారని అన్నారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందన్నారు. రాష్ట్రంలోని ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ ఇలా అన్నింట్లో దోపిడికి పాల్పడిన వైసీపీ నేతలు... అక్రమంగా సంపాధించిన సొమ్ముతో వచ్చే ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని అన్నారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రైవేటు వ్యక్తులకు చెందిన ఆస్తులు సైతం దోచుకుంటారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్... కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సైతం దుర్వినియోగం చేశారని అన్నారు. నాడు టీడీపీ పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేస్తే... వైసీపీ ఐదేళ్లలో కనీసం ఒక్క శాతం పనులు కూడా చేపట్టలేదన్నారు. జగన్ తన ప్రచార పిచ్చి కోసం కోట్లలో ప్రజాధనం తన అనుయాయులకు దోచిపెట్టారని అన్నారు. ఏపీ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధితో కూడిన సమర్థవంతమైన పరిపాలనకు కూటమి ఆధ్వర్యంలో భవిష్యత్తులో నాంది పలుకుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించి సైకో పాలనను నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని నెట్టెం రఘురాం కోరారు.

## ఎన్నికల కోడ్ అతిక్రమించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- కృష్ణా జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన రంగన్నగూడెం గ్రామ ప్రజా ప్రతినిధులు**



గన్నవరం (చైతన్యరథం): కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామ శివారు సింగన్నగూడెంలో ఎన్నికలకోడ్ అమలులోకి వచ్చిన తరువాత గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆలా కళ్యాణి ప్రోద్బలంతో స్థానిక వై.సీ.పీ నాయకులు ఎన్నికల కోడ్ ను అతిక్రమిస్తూ సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించారని దీనిపై చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి టి.రాజాబాబు కు ఆన్ లైన్ లో సమర్పించిన వినతి పత్రంలో కోరారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2021 నుంచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఎం.పీ.టీ.సీ సభ్యులు, గ్రామ సచివాలయ కార్యదర్శి ఆల కళ్యాణి నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా... ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో వైసీపీ నాయకులను ఆహ్వానించి క్రమశిక్షణరాహిత్యానికి పాల్పడ్డారని అన్నారు. ఇళ్లస్థలాల పేరుతో పలువురు వాలంటీర్లు నిబంధనలను పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల కోడ్ ను అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు.

## కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షం

**- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్**

రాజమహేంద్రవరం (చైతన్యరథం): టీడీపీ - బీజేపీ - జనసేన పార్టీల కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ - బీజేపీ - జనసేన పార్టీల కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 3వ డివిజన్‌లో బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ బొమ్మనమైన శ్రీనివాస్, టీడీపీ నాయకులు జక్కంపూడి అర్జున్ పర్యవేక్షణలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి కూటమి మ్యానిఫెస్టో పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అధికారంలో ఉండగా జగన్ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ అవినీతి ప్రభుత్వాన్ని పెకిలించి మన భవిష్య త్తును అందంగా తీర్చు దిద్దుకోవాల్సింది మనమేనని అన్నారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి వల్లే ఏపీ అభివృద్ధి చెందలేదన్నారు. గత ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుపడిరదన్నారు. జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్న సంకల్పాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన అభ్యర్థిత్వాన్ని బలపరిస్తే



రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధికి... సుందరీకరణకు తేడా తెలియకుండా, ఎలాంటి ప్రణాళికలు లేకుండా ఎంపీ భరత్ రామ్ చేసిన అనాలోచిత పనులు కారణంగా ప్రజలు నష్టపోవడంతో పాటు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ కూటమి అధికారంలోకి వస్తే గోదావరి వెంటబడి టూరిజం అభివృద్ధి చేయడం, శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ- బీజేపీ - జనసేన కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, టీడీపీ నాయకులు టేకుమూడి భద్రినాద్, మంత్రమూర్తి రాంబాబు, అహ్మాదున్నీషా, అధిక సంఖ్యలో స్థానిక టీడీపీ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# వందలకోట్లు దోచుకొని కనిగిరి ప్రజలను ఇబ్బంది పెట్టిన బుర్రా : ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి

**- నియోజకవర్గంలో అవినీతి, భూకబ్జాలతో వైసీపీ దందా**
**- మీడియా సమావేశంలో ఇంటూరి, రూప్ కుమార్ యాదవ్**



కందుకూరు (చైతన్యరథం) : అవినీతి,అక్రమాలు, భూకబ్జాలతో కనిగిరి ప్రజలను ఇబ్బంది పెట్టి వందల కోట్లు కందుకూరు వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ దోచుకున్నాడని ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గ టీడీపీ-జనసేన-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొని మాట్లాదారు.

**ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ..** కందుకూరు వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ పెద్ద అవినీతిపరుడు. అక్రమాలు, భూకబ్జాలతో కనిగిరి ప్రజలను ఇబ్బంది పెట్టి వందల కోట్లు దోచుకున్నాడు. ఇతని అరాచకాలు భరించలేక, మధుసూదన్‌ను ఓడించి తీరుతామని అక్కడి ప్రజలు తిరగబడడంతో, జగన్మోహన్‌రెడ్డి కనిగిరిలో చెత్తను కందుకూరు పంపించారు. బుర్రా మధుసూదన్ వ్యవహార శైలి కారణంగా, కందు కూరులో రాజకీయ వాతావరణం కలుషితమయ్యే ప్రమాదం ఉంది. శాంతి భద్రతలు అదుపు తప్పుతాయి. సౌమ్యుడు, అందరివాడు, స్థానికుడైన ఇంటూరి నాగేశ్వరరావుకావాలో... స్థానికేతరుడు, అక్రమార్కుడైన మధుసూదన్ కావాలో విజ్ఞులైన కందుకూరు ప్రజలు ఆలోచించి తీర్పునివ్వండి.

ఇంటూరి నాగేశ్వరరావు గత రెండేళ్ల నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజల మధ్య ఉంటున్నారు. కందుకూరు నియోజవర్గ ప్రజలందరూ ఆయనకు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరుతున్నాను. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో ఈసారి నాగేశ్వరరావు గెలుపు ఖాయంగా కనిపిస్తోంది. ఆయన చరిత్ర సృష్టించబోతున్నారు.రాష్ట్ర పోలీ సులతో ఎన్ని ఆటంకాలు సృష్టించినా, చివరకు బొప్పూడి సభ విజయవంతమైంది.

**ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ..** కనిగిరిని దోచుకున్న ఘనుడు బుర్రా మధుసూదన్. ఆయన అవినీతిపై అక్కడి ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు.ఇన్చార్జ్‌గా వచ్చిన రెండేళ్లలో శాంతి భద్రతలపరంగా కందుకూరులో ఎలాంటి సమస్య రాలేదు. నేను వివాదాలకు వెళ్లేవాడిని కాదు. అందరితో ఫ్రెండ్లీ వాతావరణం కొనసాగించే తత్వం నాది.

వైసీపీ ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం. రోడ్లన్నీ దారుణంగా ఉన్నాయి. ఓట్ల కోసం వచ్చే వైసీపీ నేతలు, ఈ ఐదేళ్లలో ఏమి అభివృద్ధి పనులు చేశారో సమాధానం చెప్పాలి.
తెలుగుదేశం, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో నిన్న బొప్పూడిలో జరిగిన సభ మహా సక్సెస్ అయ్యింది. కందుకూరు నియోజవర్గం నుంచే కాక రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది స్వచ్ఛందంగా తరలివచ్చారు. బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు.

**రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ..** నెల్లూరు పార్లమెంట్ స్థానానికి పోటీ చేయబోతున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కందుకూరు అసెంబ్లీకి పోటీ చేయబోతున్న ఇంటూరి నాగేశ్వరరావు ఇద్దరూ మచ్చలేని నాయకులు. అటువైపు పోటీ చేస్తున్న విజయ సాయిరెడ్డి, మధుసూదన్ ఇద్దరు అక్రమార్కులే. ఎవరిని ఎన్నుకోవాలో ప్రజలే ఆలోచించుకోవాలి. ఈ 55 రోజులు ప్రతి ఒక్కరూ కష్టపడితేనే గెలుపు సుసాధ్యం అవుతుంది. అలాగే జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలను కలుపుకొని వెళ్లాలని కోరుతున్నానన్నారు.

# ప్రజాగళం సభ విజయవంతంతో చరిత్ర సృష్టించాం

**- వైసీపీ ప్రభుత్వ పతనానికి నాంది పలికిన సభ**
**- మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**



**చిలకలూరిపేట (చైతన్యరథం):** తెలుగుదేశం, జనసేన,బీజేపీ 3 పార్టీల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా బొప్పూడి వద్ద నిర్వహించిన ప్రజాగళం సభకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిగా ప్రజలు హాజరై చరిత్ర సృష్టించారని ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేశారు. దక్షిణ భారత దేశంలో ఇప్పటివరకూ జరిగిన సభలలో ఇదే అతి పెద్ద సభ అని పలువురు నేతలు తనతో వ్యాఖ్యానించడం తనకెంతో సంతృప్తినిచ్చిందని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సభను ఆద్యంతం అద్భుతంగా నిర్వహించారని వారు తెలియజేశారు. హెలికాప్టర్‌లో సభా ప్రాంగణానికి చేరుకునే సమయానికి ఏరియల్ సర్వేలో సభా నిర్వహణా ప్రదేశం చుట్టూ కిలోమీటర్ల దూరంలో ప్రజలే కనిపించారని మోడీ బాబుతో చెప్పడం జరిగిందని ప్రత్తిపాటి తెలిపారు.

**భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేక అభినందనలు**

ఇంతటి గొప్ప సభను నిర్వహించడానికి భూములిచ్చిన రైతులకు ముందుగా నా ధన్యవాదాలు అని ప్రత్తిపాటి తెలిపారు. సభావేదిక, పార్కింగ్ తదితర అవసరాలకు 300 ఎకరాలు భూమిని మాకు అందించడంలో రైతులు అందించిన సహకారం ఎన్నటికీ మరువలేనిదని అని ప్రత్తిపాటి తెలియజేశారు. పంటలు వేసి ఉన్న పొలాలను సైతం రైతులు సభ నిర్వహణకు స్వచ్ఛందంగా ఇవ్వడం కారణంగానే ఈ విజయం సాధ్యమైందని, బొప్పూడి రైతులు మరియు చుట్టు ప్రక్కల గ్రామాల రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వారికి కూడా ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**మోడీకి ముందస్తు శుభాకాంక్షలు**

2014 గుంటూరులో ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో జరిగిన తొలిసభలో నాటి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడిగా సభను పర్యవేక్షిం చానని, మరలా పదేళ్ల తరువాత నా పర్యవేక్షణలోనే ఎన్డీయే మిత్ర పక్షాల ఆధ్వర్యములో తలపెట్టిన తొలి బహిరంగ సభ ఇక్కడ జరగడం నా అదృష్టమని మోడీతో తెలిపానని, నాటి సెంటిమెంట్ మరలా పునరావృతం అవుతుందని, 3వ సారి అధికారంలోకి వచ్చి మీరు హ్యాట్రిక్ సాధించబోతున్నారని మోడీకి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సభ సజావుగా సాగకుండా ఇబ్బంది పెట్టదానికి అన్ని ప్రయత్నాలు ఈ ప్రభుత్వం చేసింది. సభ సజావుగా సాగడానికి సహకరించాల్సిన ప్రభుత్వం ఏ మాత్రం సహకరించకపోగా, సభ జరిగే సమయంలో 3 సార్లు విద్యుత్ సరఫరాను నిలిపివేసిందని, మైక్ సిస్టమ్ ఆర్గనైజింగ్ ఏరియాలోకి దూకిన వారిని నియంత్రించాలని సాక్షాత్తూ దేశ ప్రధాని అభ్యర్థించినా పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోకుండా విఫలం చెందారని, ట్రాఫిక్ ఆంక్షలు పేరుతో లక్షలాది మందిని సభా స్థలికి చేరుకోకుండా చేశారని, ఇటువంటి చర్యలతో ప్రభుత్వానికి అప్రతిష్ట తప్పా, సాధించేది ఏమీ ఉండదని హితవు పలికారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజలు స్వచ్ఛందంగా గ్రామాలకు గ్రామాలు ట్రాక్టర్లు, ఆటోలు,బస్సులు పెట్టుకుని తరలి వచ్చి సభను పెద్ద ఎత్తున జయప్రదం చేశారన్నారు.


## కార్యకర్తలు జోలికి వస్తే తాట తీస్తా



**- తప్పుడు రాజకీయాలు చేస్తే లాక్కొచ్చి రోడ్డుకీడుస్తాను**
**- మండపేట మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ళ మాస్ వార్నింగ్**

**మండపేట (చైతన్యరథం):** తన కార్యకర్తల జోలికి వచ్చినా, వారిని బెదిరించినా ఒక్కొక్కరి తాట తీస్తానని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత ఆయన చిలకలిలూరిపేట సభ కోసం మాట్లాడారు. తన జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా చిలకలూరిపేటలో జన ప్రభంజనం చూడటం జరిగిందనీ, ఇది జగన్ ప్రభుత్వంపై వున్న వ్యతిరేకతకు సాక్ష్యమని ఎమ్మెల్యే వేగుళ్ళ అన్నారు. హైవే పై 13 కిలో మీటర్ల దూరం ట్రాఫిక్ స్తంభించిందన్నారు. నేల ఈనిందా అన్నట్టు జనం లక్షలాదిగా తరలివచ్చారన్నారు. లక్షలాది మంది ప్రజలు సభకు రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈసారి కూటమి విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. కాగా మండపేట లో కొంతమంది వైసీపీ నాయకులు బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. టీడీపీ లో ఎవరైనా చేరుతుంటే బెదిరింపులకు పాల్పడుతున్నారని, అటువంటి వారికి బుద్ధి చెప్పి తీరతానన్నారు. ఇలా బెదిరింపులకు పాల్పడే వారు తోట గెలవకపోతే హైదరాబాద్ పోతామని చెబుతున్నారని, హైద్రాబాద్ కాదు ఇంకెక్కడికి వెళ్ళినా సరే లాక్కొచ్చి రోడ్డు కీడుస్తానని హెచ్చరించారు. తాను ఇంతకు ముందులా వుండనని, ఖచ్చితంగా తన తీరు మార్చుకుని బెదిరింపులకు పాల్పడే వారికి బుద్ధి చెప్పితీరతానని స్పష్టం చేశారు. రాజకీయాలు ఆరోగ్య వంతం గా చేయాలని, తప్పుడు రాజకీయాలకు పాల్పడితే మాత్రం పరిణామాలు తీవ్రంగా వుంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఉంగరాల రాంబాబు, వాదా ప్రసాదరావు, కొవ్వాద అప్పన్నబాబు, బండి గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యానందరావుని మర్యాద పూర్వకంగా కలసిన రాకుర్తివారిపాలెం టీడీపీ,జనసేన యువత



**కొత్తపేట (చైతన్యరథం)** : మండలం మోడేకుర్రు గ్రామ శివారు రాకుర్తివారి పాలెంకు చెందిన తెలుగుదేశం, జనసేన పార్టీల యువత వాడపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావుని మర్యాదపూర్వకంగా కలసి మద్దతు తెలియజేశారు.

ఈ ఎన్నికలలో అన్నివిధాలా పూర్తి సహాయసహకారాలు అందిస్తామని యువత తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థిగా నన్ను గెలిపించాలని, తరువాత మీ అందరికీ నేను అండగా వుంటానని హామీ ఇచ్చారు.

## పేదల ఆకలి తీర్చడమే సంకీర్ణ ప్రభుత్వ లక్ష్యం!

**- రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు**



**జగ్గంపేట (చైతన్యరథం) :** పేదల ఆకలి తీర్చడమే సంకీర్ణ ప్రభుత్వ లక్ష్యమని, జగన్ రెడ్డి రద్దు చేసినా తెలుగుదేశం పార్టీ అనేక చోట్ల కొనసాగిస్తుందని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు అన్నారు. జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద గత 14 నెలలుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి ఉచిత భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే ఈ సోమవారం చిత్రపు గోపాలరావు, సుందరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు పి టి ప్రసాద్ సీతా మహాలక్ష్మి దంపతులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చాలని రూపొందించిన అన్నా క్యాంటీన్లు జగన్ రెడ్డి రద్దు చేసినా తెలుగుదేశం పార్టీ అనేక చోట్ల కొనసాగిస్తుందని అందులో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో జ్యోతుల నెహ్రూ , నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో14 నెలలుగా కొనసాగుతుందని రేపు రాబోయే సంకీర్ణ ప్రభుత్వంలో ప్రతి చోట అన్న కాంటీన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, కింగం రమణ, దా పర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, ఎండి కాజా, దేగల సత్తిబాబు, రాయి సాయి, కొండ్రోతు శ్రీను, మారిశెట్టి గంగ,సాంబతుల చంద్రశేఖర్, నండ్ల చిరంజీవి, కొత్త నాగ పండు, కేసిబోయిన చిన్ని, పుర్రె వీరబాబు, గారపాటి సత్తిబాబు, ప్రేమ స్వరూప్ బుజ్జి, యర్లగడ్డ, నారాయణ, కొండ్రోతు రమణ, కుప్పాతారావు, వానశెట్టి శ్రీను, గొర్రెల వీరబాబు, సారిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజాగళం' సభతో వైసీపీ మాఫియాకు నిద్రకరువైంది

**- టీడీపీ ఐదేళ్లలో కేంద్రం నుండి ఏం తెచ్చిందో మోదీ చెప్పారు**
**- జగన్ రెడ్డి ఐదేళ్లలో కేంద్రం ఏం తెచ్చారో చెప్పే ధైర్యం ఉందా?**
**- రాష్ట్రాభివృద్ధి కూటమితోనే సాధ్యమన్న వీరంకి వెంకట గురుమూర్తి**



**విజయవాడ (చైతన్యరథం):** గ్రాఫిక్స్ సభలతో బతికే బులుగు బ్యాచ్‌కి నిన్నటి 'ప్రజాగళం' సభతో గుండెల్లో గుణపం దిగినట్లైందని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఎద్దేవా చేశారు. ఈ మేరకు విజయవాడ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రం నుండి ఏమేం తెచ్చిందో, ఏం సాధించుకుందో ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ప్రకటించారు. కానీ, గత ఐదు సంవత్సరాల్లో కేంద్రం నుండి ఇది తెచ్చామని చెప్పుకోలేని దైన్యంలో జగన్ రెడ్డి ఉన్నారు.

కేంద్ర విద్యా సంస్థలు, కేంద్ర పరిశ్రమలు తెచ్చి రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీ పడేలా నిలిపాం. పెట్టుబడులకు గమ్యస్థానంగా, విద్య, ఉపాధి కేంద్రంగా రాష్ట్రాన్ని మార్చాం. కేంద్ర తోడ్పాటుతో పోలవరం ప్రాజెక్టుని మేం పరుగులు పెట్టిస్తే.. గత ఐదేళ్లలో పోలవరం డీపీఆర్ కూడా ఆమోదించుకోలేని దుస్థితి జగన్ రెడ్డిది కాదా? కేంద్రం పోలవరం కోసం రూ.8 వేల కోట్లు ఇస్తే అందు లోనూ రూ.2500 కోట్లు దారి మళ్లించడం నిజం కాదా? కేంద్రం గత ఐదేళ్లలో 10 లక్షల ఇళ్లు కేటాయిస్తే.. 10% కూడా పూర్తి చేయలేకపోయారని ప్రధాని ప్రకటించినా ఇంకా సిగ్గురాలేదా? ప్రత్యేక హోదా ఎందుకు అడగలే దని వైసీపీ బ్యాచ్ అడుగుతోంది. విభజన హామీలు అమలు చేయ లేదు అంటున్నారు. సన్నాసిని అడుగుతున్నా. ఆ టిక్‌టాక్ తిక్క లోడిని అడుగుతున్నా. ఐదేళ్లు ఎంపీగా ఉండి నువ్వేం చేశావ్? రాష్ట్రం కోసం గానీ, రాష్ట్ర భవిష్యత్తు కోసం గానీ ఒక్క రోజైనా పోరాటం చేశావా? జగన్ రెడ్డి అరాచక విధానాలు, దుర్మార్గపు పాలనతో అభివృద్ధి అడుగంటి పాతికేళ్లు వెనక్కి వెళ్లాం. మళ్లీ రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుంది. అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండే రాష్ట్రాభివృద్ధికి బాటలు వేస్తామని వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు.

## రెండేళ్లుగా విరామం లేదు.. నిద్ర లేదు: మృణాల్ ఠాకూర్



'సీతారామం', 'హాయ్ నాన్న' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె గత రెండేళ్లుగా చేసిన సినిమాల గురించి మాట్లాడారు. "సినిమాల నుంచి గ్యాప్ తీసుకుంటే వెనకబడిపోతాం అనుకున్నా. రెండేళ్లుగా విరామం లేకుండా వర్క్ చేస్తున్నాను. సరైన నిద్ర కోసం ఎదురుచూసిన సందర్భాలున్నాయి. కుటుంబంతో గడిపేందుకూ సమయం కేటాయించలేకపోయా. ఆలోచనా విధానం మారాలంటే సినిమాల నుంచి కొంత విరామం తీసుకోవాలి. అప్పుడే సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతాం. లేదంటే తప్పులు చేసే అవకాశముంటుంది. ప్రతిభతో పాటు మంచి కథలను ఎంచుకునే ఆలోచన ఉంటేనే పరిశ్రమలో రాణించగలం. గతంలోకి చూస్తే నా ప్రయాణంలో ఓ ఛాలెంజ్ ఉంది. ఇప్పటి వరకూ విభిన్నమైన పాత్రల్లో నటించాను. నా మొదటి సినిమా 'లవ్ సోనియా' నాపై చాలా ప్రభావం చూపింది. 'మేడిన్ హెవెన్2'లో గృహహింసకు గురైన అధీరా పాత్రలో కనిపించాను. ఓ సన్నివేశంలో నటిస్తూ భావోద్వేగానికి లోనయ్యా. చివరిగా 'పూజా మేరీ జాన్' గురించి నేను చెప్పనవసరం లేదు. సినిమా ఉద్దేశం ప్రేక్షకులే మాట్లాడుకుంటారు" అని మృణాల్ వెల్లడించారు.

విజయ్ దేవరకొండ హీరోగా పరశురామ్ తెరకెక్కించిన 'ఫ్యామిలీ స్టార్' చిత్రంలో మృణాల్ కథానాయిక. ఫ్యామిలీ, క్లాస్, మాస్, లవ్ అన్ని రకాల అంశాలతో చిత్రాన్ని రూపొందించారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. ఏప్రిల్ 5న థియేటర్లకు వస్తోంది 'ఫ్యామిలీ స్టార్'.

## హిట్ కాంబోలో నితిన్.. 12 ఏళ్ల తర్వాత



దాదాపు 12 ఏళ్ల తర్వాత హిట్ కాంబోలో సినిమా రాబోతోంది. యువ హీరో నితిన్ సరైన హిట్ లేక సతమతమవుతున్నాడు. నాలుగేళ్ల క్రితం 'భీష్మ' సినిమాతో హిట్ అందుకున్న నితిన్, తరువాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్‌లే. మాచర్ల నియోజకవర్గం, మ్యాస్ట్రో, రంగ్‌దే, ఎక్స్‌ట్రార్డినరీ సినిమాలు చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. అందుకే గతంలో తనకు సూపర్ హిట్ ఇచ్చి కెరీర్‌కు ఊపు తెచ్చిన దర్శకుడితో మళ్లీ సినిమా చేసేందుకు మొగ్గుచూపుతున్నాడట. 'సై' సినిమా తర్వాత సరైన హిట్ లేక కెరీర్ అయిపోయిందనుకున్న తరుణంలో 'ఇష్క్' మూవీతో స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ ఇచ్చాడు నితిన్. విక్రమ్ కె కుమార్ దర్శకత్వం వహించిన ఆ మూవీ సూపర్ హిట్ అయ్యింది. ఆ తర్వాత వచ్చిన కొన్ని సినిమాలు కూడా హిట్ కావడంతో నితిన్ కెరీర్ మళ్లీ గాడిలో పడింది. ఇప్పుడు కూడా వరుస ఫ్లాఫ్‌లతో ఇబ్బంది పడుతున్న ఈ యువ హీరో మళ్లీ తనకు హిట్ ఇచ్చిన విక్రమ్ దర్శకత్వంలో మూవీ చేసేందుకు సిద్ధమయ్యాడని ఫిల్మ్ నగర్ టాక్. ఈ సినిమాను 'హనుమాన్' లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మూవీ నిర్మించిన నిరంజన్ రెడ్డి నిర్మాతగా వ్యవహరించనున్నారట.





### రాజమౌళి సినిమాలో విలన్‌గా స్టార్ హీరో

'ఆర్ఆర్ఆర్'తో ప్రపంచస్థాయిలో సత్తా చాటిన ఎస్ఎస్ రాజమౌళి తన తదుపరి సినిమాని మహేష్‌తో ప్లాన్ చేయడం తెలిసిందే. మహేష్ 29వ ప్రాజెక్ట్.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది. ఈ సినిమాలో విలన్‌గా బిగ్ స్టార్ నటించనున్నాడట. రాజమౌళి సినిమాల్లో విలన్ రోల్స్ పవర్‌ఫుల్‌గా ఉంటాయి. ఇందులోనూ హీరో, విలన్ రోల్స్ నువ్వానేనా అన్నట్టే ఉంటాయట. అందుకే విలన్ రోల్ కోసం బిగ్ స్టార్‌ని రంగంలోకి దింపాలని చూస్తున్నారట. ఈ క్రమంలో రాజమౌళి దృష్టి హృతిక్ రోషన్‌పై పడినట్లు సమాచారం. ఇప్పటికే హృతిక్ కొన్ని సినిమాల్లో నెగటివ్ రోల్స్ పోషించి అదరగొట్టాడు. పైగా రాజమౌళి సినిమా అంటే ఏమాత్రం వెనకాడకుండా హృతిక్ అంగీకరించే అవకాశముంది. హృతిక్ డెసిషన్ ఎలా ఉంటుందో చూడాలి.



## సర్ఫరాజ్ రీఎంట్రీ..

టీమిండియా యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ ఐపీఎల్‌లో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. రంజీ ట్రోఫీలో పరుగుల వరద పారించి ఎట్టకేలకు టీమిండియా తలుపు తట్టిన సర్ఫరాజ్‌కు ఈ ఏడాది ఐపీఎల్ కాంట్రాక్ట్ దక్కని విషయం తెలిసిందే. ఢిల్లీ క్యాపిటల్స్ వదులుకోవడంతో అతడు వేలానికి వచ్చాడు.

కానీ ఐపీఎల్ వేలంలో ఏ ఫ్రాంచైజీ సర్ఫరాజ్‌పై ఆసక్తి చూపలేదు. పేస్, స్పిన్‌ను దూకుడుగా ఎదుర్కొంటూ బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించే సామర్థ్యం ఉన్న అతడి కోసం ఏ ఫ్రాంచైజీ ముందుకు రాలేదు. అయితే వేలం తర్వాత సర్ఫరాజ్ టీమిండియాలో చోటు సంపాదించుకున్నాడు. అనంతరం అతనికి డిమాండ్ పెరిగింది.

ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో రాణించిన సర్ఫరాజ్‌ను రిప్లేస్‌మెంట్‌తో దక్కించుకోవాలని ఫ్రాంచైజీలు భావిస్తున్నాయి. అయితే ఈ రేసులో అందరి కంటే ముందు గుజరాత్ టైటాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆ జట్టు వికెట్ కీపర్ రాబిన్ మింజ్ బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. దీంతో అతడు ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు.

రాబిన్ మింజ్ స్థానంలో సర్ఫరాజ్‌ను తీసుకోవాలని గుజరాత్ భావిస్తోంది. ఈ జార్ఖండ్ వికెట్ కీపర్ కోసం గుజరాత్ టైటాన్స్ ఏకంగా రూ.3.6 కోట్లు ఖర్చు పెట్టింది. అయితే సర్ఫరాజ్ కోసం గుజరాత్‌తో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీలు కూడా ఆసక్తి చూపిస్తున్నాయని సమాచారం.

## వరుస షాక్‌లతో చెన్నై సూపర్ కింగ్స్

### శ్రీలంకతో జరుగుతున్న మూడో వన్డేలో గాయపడిన పేసర్



డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభంకాక ముందే మరో సీఎస్‌కే ప్లేయర్ గాయపడ్డాడు. రూ. 2 కోట్లు వెచ్చించి వేలంలో కొనుగోలు చేసిన ముస్తాఫిజుర్ రెహ్మాన్ స్ట్రెచర్ మీద మైదానాన్ని వీడే పరిస్థితి ఎదుర్కొన్నాడు.

శ్రీలంకతో జరుగుతున్న మూడో వన్డేలో బంగ్లాదేశ్ సీనియర్ పేసర్ ముస్తాఫిజు రెహ్మాన్ గాయపడ్డాడు. అతని తొడ కండరాలు పట్టేశాయి. నొప్పితో విలవిలలాడిన అతడు స్ట్రెచర్‌పై మైదానాన్ని వీడాడు. అయితే అతడి గాయం తీవ్రత గురించి ఇంకా పూర్తి వివరాలు తెలియలేదు. కానీ మార్చి 22న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరగనున్న ప్రారంభ మ్యాచ్‌కు ముస్తాఫిజుర్ దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

ఒకవేళ ముస్తాఫిజుర్ గాయం తీవ్రమైనదైతే అతడు మరిన్ని మ్యాచ్‌లకూ దూరమయ్యే అవకా శాలు ఉన్నాయి. మరోవైపు న్యూజిలాండ్ ప్లేయర్ డెవాన్ కాన్వే, శ్రీలంక పేసర్ మథీశ పతిరన కూడా గాయపడిన విషయం తెలిసిందే. తొలి ఫేజ్ మ్యాచ్‌లకు వీరిద్దరు దూరమయ్యారు. వేలు గాయంతో కాన్వే, ఎడమతొడ కండరాల సమస్య తో పతిరన ఆటకు దూరమయ్యారు. అయితే మిగిలిన మ్యాచ్‌లకు అయినా వీరిద్దరు సీఎస్‌కే జట్టుతో చేరతారనే విషయంపై స్పష్టత లేదు.

కాగా, జూన్‌లో టీ20 ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో ఆటగాళ్ల ఫిట్‌నెస్‌పై అన్ని దేశాల క్రికెట్ బోర్డులు దృష్టిసారించాయి. దీంతో పూర్తిగా ఫిట్‌నెస్ సాధిస్తేనే లీగ్‌లో పాల్గొనడానికి కాన్వే, పతిరన, ముస్తాఫిజుర్‌కు ఆయా దేశాల బోర్డులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నాయి. గత సీజన్‌లో సీఎస్‌కే ఛాంపియన్‌గా నిలవడంలో కాన్వే కీలకపాత్ర పోషించాడు. 16 మ్యాచ్‌ల్లో 672 పరుగులు చేశాడు. ఫైనల్‌లో దూకుడుగా 47 రన్స్ చేశాడు. ఈ సీజన్‌లో కాన్వే పాల్గొనడంపై అనిశ్చితి నెలకొనడం సీఎస్‌కేకు ప్రతికూలాంశమే.

*చెన్నై సూపర్ కింగ్స్:* రుతురాజ్ గైక్వాడ్, డెవాన్ కాన్వే, అజింక్య రహానె, ఎంఎస్ ధోని (కెప్టెన్), రవీంద్ర జడేజా, శివమ్ దూబే, మొయిన్ అలీ, అజయ్ మండల్, నిశాంత్ సింధు, మిచెల్ శాంట్నర్, తీక్షణ, ప్రశాంత్ సోలంకి, దీపక్ చాహర్, మథీశ పతిసర, రాజవర్ధన్, ముకేశ్ చౌదరి, తుషార్ దేశ్‌పాండే, సిమర్‌జీత్ సింగ్, షేక్ రషీద్, డారిల్ మిచెల్, సమీర్ రిజ్వీ, ముస్తాఫిజుర్ రెహ్మాన్, రచిన్ రవీంద్ర, శార్దూల్ ఠాకూర్, అరవెల్లి అవనీష్

## ఇదొక అద్భుత అనుభూతి: స్మృతి మందాన



ఐపీఎల్‌లో 16 సీజన్లలో పురుషుల జట్టుకు సాధ్యం కాని కలను రెండో సీజన్‌లోనే రాయల్ ఛాలెంజర్స్ బెంగ ళూరు మహిళా జట్టు నెరవేర్చింది. మహిళల ప్రీమియర్ లీగ్ ఫైనల్లో ఢిల్లీని చిత్తు చేసి సగర్వంగా కప్‌ను అందు కొంది. మ్యాచ్ అనంతరం కెప్టెన్ స్మృతి మందాన స్పంది స్తూ.. ఈ విజయం జట్టుకు అత్యంత నమ్మకమైన అభిమానుల కోసమేనని వ్యాఖ్యానించింది. "మేం విజయం సాధించామనే వాస్తవాన్ని ఇంకా నమ్మలేకపోతున్నాం. కాస్త సమయం పట్టే అవకాశం ఉంది. ఛాంపియన్‌గా నిలవడంపై ఎలా స్పందించాలో తెలియడం లేదు. కానీ, ఒక మాట చెబుతా. మా ఆటపై గర్వంగా ఉంది. ఎన్నో ఎత్తు పల్లాలను ఎదుర్కొని ఇక్కడి వరకు వచ్చాం. గతాన్ని మరిచి ఇప్పుడు విజేతగా నిలిచాం. ఇదొక అద్భుతమైన అనుభూతి. మాకు లీగ్ దశలో చివరి మ్యాచ్ క్వార్టర్ ఫైనల్ లాంటిది. దానిని అధిగమించాం. తర్వాత సెమీస్, ఫైనల్లో లోనూ విజేతగా నిలిచాం. ఇలాంటి పెద్ద టోర్నీల్లో సరైన సమయంలో అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించాం. గతేడాది నుంచి ఎన్నో పాఠాలను నేర్చుకున్నాం. జట్టుగా మేం ఆర్సీబీ తరపున టైటిల్ సాధించాం. తప్పకుండా టాప్ -5 అద్భుత విజయాల్లో ఇదొకటి. వరల్డ్ కప్ ఎప్పటికీ టాప్. ఆర్సీబీ అభిమానుల నుంచి చాలా మెసేజ్లు వచ్చాయి. 'ఈ సాలా కప్ నమదే' ప్రతిసారి వినిపించే నినాదం. ఇప్పుడు దానిని నిజం చేసి నిరూపించాం" అని స్మృతి మంధాన వెల్లడించింది.

# ఎలక్టోరల్ బాండ్ల నంబర్ల వివరాలు చెప్పాల్సిందే : సుప్రీంకోర్టు



**ఢిల్లీ:** ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించి పూర్తి వివరాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎలక్టోరల్ బాండ్ల నంబర్ల వివరాలు తెలియజేయాలని చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం సోమవారం తీర్పునిచ్చింది. బాండ్లకు సంబంధించి అన్ని వివరాలను ఈ నెల 21వ తేదీ లోగా ఎన్నికల సంఘానికి ఇవ్వాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని ఆదేశించింది. 'బాండ్ల విషయానికి సంబంధించి ప్రతి సమాచారం తెలియాలి.

ఏ విషయాన్ని దాచొద్దనే ఉద్దేశంతో గతంలో తీర్పు ఇచ్చాం. ఏ వ్యక్తి లేదా సంస్థ రాజకీయ పార్టీలకు ఎంత మొత్తం విరాళం అందజేశారనే విషయాన్ని తెలిపే యునిక్ నంబర్ల వివరాలు ఎన్నికల సంఘానికి ఇవ్వాల్సిందే అని' సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. బాండ్లకు సంబంధించి పూర్తి వివరాలను ఎన్నికల సంఘానికి ఇచ్చేశామని మార్చి 21వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా సుప్రీంకోర్టు లో అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్బీఐ చైర్మన్‌కు సర్వోన్నత న్యాయస్థాన ధర్మాసనం స్పష్టం చేసింది. ఎస్బీఐ నుంచి వివరాలు అందిన వెంటనే ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో అప్ లోడ్ చేయాలని స్పష్టం చేసింది.

## రాహుల్ శక్తి వ్యాఖ్యలకు

# మోదీ ఘాటు కౌంటర్



**జగిత్యాల:** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన 'శక్తి' వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూటిగా స్పందించారు. 'ఇండి' కూట మి సవాలును తాను స్వీకరిస్తున్నానని అన్నారు. ప్రతి తల్లి తనకు శక్తి రూపమేనని అన్నారు. తెలంగాణ లోని జగిత్యాల లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, తమ పోరాటం శక్తితోనేనంటూ 'ఇండి' కూటమి చెబుతోందని, తన వరకూ ప్రతి తల్లి, చెల్లి, కూతురు అంతా శక్తిస్వరూపాలేనని, శక్తి రూపంలో వారిని ఆరాధిస్తానని, తాను భరతమాత ఆరాధకుడినని చెప్పారు. ఈ శక్తిని అంతం చేస్తామంటూ 'ఇండి' కూటమి సవాలును ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.

**రాహుల్ ఏమన్నారంటే:**
ముంబైలో ఆదివారం జరిగిన 'భారత్ జోడో న్యాయయాత్ర' ముగింపు సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, మోదీపై పోరాటం వ్యక్తిగతం కాదన్నారు. శక్తి(అధికారం)కి వ్యతిరేకంగా తాము పోరాడుతున్నామని, ఇక్కడ శక్తి అంటే ఏమిటనే ప్రశ్న ఉందని అన్నారు. రాజు (మోదీ) ఆత్మ ఈవీఎంలు, ఈడీ, సీబీఐ, ఆదాయం పన్ను సంస్థల్లో ఉందని, అవి లేకుండా గెలవలేరని విమర్శించారు.

# నేవీ ఆపరేషన్‌పై జై శంకర్ ఆసక్తికర వ్యాఖ్య





**ఢిల్లీ:** సోమాలియా సముద్రపు దొంగల చేతిలో హైజాక్‌కు గురైన ఓ వాణిజ్య ఓడను ను భారత నౌకాదళం కాపాడిన విషయం తెలిసిందే. దాంతో మన రక్షణ సిబ్బంది చేసిన ఆపరేషన్‌పై బల్గేరియా నుంచి కృతజ్ఞతలు వ్యక్తమయ్యాయి. దీనికి మన విదేశాంగ మంత్రి జై శంకర్ స్పందించిన తీరు ఆకట్టుకుంటోంది. మాల్టా పతాకంపై వెళుతున్న నౌకను సముద్రపు దొంగలు గతేడాది డిసెంబరులో హైజాక్ చేశారు. ఇతర దేశాల నౌకలను దోచుకునేందుకు దానిని మదర్ షిప్‌గా ఉపయోగించే ప్రమాదం ఉందని భారత నేవీ గుర్తించింది. దానిని రక్షించేందుకు ఐఎన్ఎస్ కోల్‌కతా, ఐఎన్ఎస్ సుభద్రలతోపాటు సీ గార్డియన్ డ్రోన్లను మోహరించింది. ఆపరేషన్‌లో భాగంగా భారత తీరానికి దాదాపు 2600 కిలోమీటర్ల దూరంలో వాయుసేన తన సీ-17" సరకు రవాణా విమానం ద్వారా రెండు చిన్నపాటి యుద్ధ బోట్లను కచ్చితమైన ప్రదేశంలో జారవిడిచింది. మెరైన్ కమాండోలా కిందికి దిగి... దొంగల ఆటకట్టించారు. మొత్తం 17 మంది బందీలను విడిపించి... 35 మంది సముద్రపు దొంగలను అదుపులోకి తీసుకున్నారు.నౌక సిబ్బందిలో ఏడుగురు బల్గేరియా జాతీయులు ఉన్నారు. దీనిపై ఆ దేశ ఉప ప్రధాని, విదేశాంగశాఖ మంత్రి మారియా గాబ్రియెల్ ఎక్స్(గతంలో ట్విటర్) వేదికగా భారత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. "మీరు అందించిన సహకారానికి ధన్యవాదాలు. సిబ్బంది రక్షణ కోసం కలిసి పనిచేస్తాం' అని అన్నారు. అందుకు జై శంకర్ స్పందిస్తూ... "స్నేహితులు ఉన్నది అందుకే కదా" అని బదులిచ్చారు. ఇదిలా ఉండగా... ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై కొంతకాలంగా హౌతీ తిరుగుబాటుదారుల దాడులకు దిగుతున్నారు. ఇదే సమయంలో సోమాలియా దొంగలూ రెచ్చిపోతున్నారు. నౌకల్ని అపహరించడం.. దాని యజమానుల నుంచి డబ్బు గుంజుకోవడం వారికి రివాజుగా మారింది. ఈ పరిణామాల మధ్య ఆయా జలమార్గాలపై నిఘా ఉంచేందుకు మన నౌకాదళం 10కి పైగా యుద్ధనౌకలను మోహరించింది.

# లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈసీ సంచలన నిర్ణయం


### - ఆరు రాష్ట్రాల హెూం సెక్రటరీలను తొలగించిన ఈసీ




**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. ఆరు రాష్ట్రాల హోం సెక్రటరీలు, బెంగాల్ పోలీసు చీఫ్‌లపై వేటు వేసింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ఈసీ తొలిసారి చర్యలు తీసుకుంది. గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల హెూంశాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఈసీఐ ఉత్తర్వులు జారీ చేసింది. మిజోరం, హిమాచల్ ప్రదేశ్‌లోని సాధారణ పరిపాలనా విభాగం కార్యదర్శులను కూడా తొలగించింది. పశ్చిమ బెంగాల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ని (డీజీపీ) తొలగించేందుకు ఎన్నికల సంఘం అవసరమైన చర్యలు తీసుకుందని ఈసీ వర్గాలు తెలిపాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈసీ ఈ మేరకు బదిలీలు చేపట్టారు. ఎన్నికలకు ముందు ఇలాంటి బదిలీలు చేపట్టడం సాధారణ విషయమే.

మరోవైపు బృహన్ ముంబై మున్సిపల్ కమిషనర్ ఇక్బాల్ సింగ్ చాహల్‌తో పాటు అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను కూడా తొలగిస్తున్నట్లు ఈసీ పేర్కొంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలోని ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా మూడేళ్ల పూర్తి చేసుకున్న, సొంత జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులను బదిలీ చేయాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఎన్నికల సంఘం ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంలో మహారాష్ట్ర విఫలమైందనే ఆరోపణలు వ్యక్తమైన విషయం తెలిసిందే.

# బీహార్ ఎన్డీఏ కూటమిలో తేలిన సీట్ల లెక్క..



**బీహార్ :** బీహార్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి సీట్ల లెక్క తేలింది. రాష్ట్రంలోని మొత్తం 40 స్థానాలకుగాను అధికార ఎన్డీఏ కూటమి నుంచి బీజేపీ 17 స్థానాల్లో, ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ నేతృత్వంలోని జేడీయూ 16 స్థానాల్లో, చిరాగ్ పాశ్వాన్ సారథ్యంలోని లోక్ జనశక్తి పార్టీ 5 స్థానాల్లో పోటీ పడనున్నాయి. జితన్‌రామ్ మాంఝీ నేతృత్వంలోని అవామీ హిందుస్థాన్ మోర్చా, ఉపేంద్ర కుశ్వాహ నేతృత్వంలోని ఆర్ఎల్ఎమ్ ఒక్కో స్థానంలో బరిలో దిగనున్నాయి. ఈ విషయాన్ని ఎన్డీఏ కూటమి సోమవారం సాయంత్రం వెల్లడించింది. మూడేళ్ల క్రితం లోక్ జనశక్తి పార్టీని చీల్చి కేంద్ర కేబినెట్‌లో మంత్రి పదవి దక్కించుకున్న పశుపతి పరాస్ వర్గం ఎల్జేపీ ఈసారి ఎన్డీఏ కూటమిలో లేదు. పాశ్వాన్ కమ్యూనిటీలో పట్టు కోల్పోయిన ఆ పార్టీని ఎన్డీఏ దూరం పెట్టింది. బీహార్‌లో పాశ్వాన్ కమ్యూనిటీకి 6 శాతం ఓట్లు ఉన్నాయి. ఆ మొత్తం ఆరు శాతం ఓట్లపై చిరాగ్ పాశ్వాన్ వర్గం కమాండ్ సాధించింది. ఎల్జేపీ కంచుకోట అయిన నవడ లోక్‌సభ స్థానం నుంచి ఈసారి బీజేపీ పోటీపడనుంది. గయా, కారకట్‌కు బదులుగా జేడీయూకు షియోహర్ లోక్‌సభ స్థానం కేటాయించారు. అదేవిధంగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుచుకున్న కిష్టగంజ్ లోక్‌సభ స్థానంలో కూడా జేడీయూ బరిలో దిగనుంది.

# అఫ్గనిస్థాన్‌పై పాక్ వైమానిక దాడి


### - 8 మంది దుర్మరణం, పలు ఇళ్లు ధ్వంసం



ఉగ్ర వాదులకు ఆశ్రయం ఇస్తోందనే సాకుతో పాకిస్థాన్ సోమవారం అఫ్గానిస్థాన్‌పై వైమానిక దాడులు చేసింది. మొత్తం రెండు దాడుల్లో ముగ్గురు పిల్లలు సహా ఐదుగురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. ఈ చర్యను అఫ్గానిస్థాన్ ప్రతినిధి ఖండించారు. ఈ చర్య తమ దేశ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించిందని చెప్పారు. "ఇస్లామిక్ ఎమరేట్ ఆఫ్ అఫ్గానిస్థాన్ సార్వభౌమత్వం విషయంలో ఏమాత్రం రాజీ పడదు. పాకిస్థాన్ స్వదేశంలో ఉగ్రవాదాన్ని అణచివేయలేక మమ్మల్ని నిందించడం తగదు. అక్కడి ప్రభుత్వంలోనే అసమర్థత నెలకొంది. ఇలాంటి చర్యలకు (వైమానిక దాడుల వంటి) తీవ్ర పరిణామాలు ఉంటాయి. వాటిని అదుపుచేయడం పాక్ వల్ల కాదు" అని జబియుల్లా ముజాహిద్ పేర్కొన్నారు.

తూర్పు ప్రావిన్స్‌లోని ఖోస్ట్, పాక్టికలో సోమవారం తెల్లవారుజామున 3గంటల సమయంలో పాకిస్థాన్ విమానాలు దాడులు నిర్వహించాయి. ఇప్పటికే పాక్-అఫ్గాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ దాడులు జరగడం గమనార్హం. వీటిపై పాక్ విదేశాంగశాఖ నోరు మెదపలేదు.

పాకిస్థాన్‌లోని ఖైబర్ ప్రాంతంలో రెండ్రోజుల క్రితం భారీ ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు భద్రతా సిబ్బంది మరణించారు. వీరి అంత్యక్రియలు సందర్భంగా పాక్ అధ్యక్షుడు ఆసీఫ్ అలీ జర్దారీ స్పందిస్తూ కచ్చితంగా తమ వీరుల త్యాగాలు వృథాగా పోవని ప్రతిజ్ఞ చేశారు. టీటీపీ ఉగ్రవాదులే ఈ దాడి చేసినట్లు అనుమానిస్తున్నారు. ఈ సంస్థను అఫ్గాన్ భూభాగం కేంద్రంగా నడిపిస్తున్నారు.


TEAM YELLOW
త్వరగా లోడ్ చేయండ్రా బాబూ...
ఎలచ్చన్లు
వచ్చేశాయ్..
TEAM YELLOW